# జనం రిపోర్టర్
తెలుగు దినపత్రిక



విలేకరులు కావలెను.

Janam Reporter

ఆంధ్ర, తెలంగాణలో వెలువడుతున్న జనం రిపోర్టర్ దినపత్రికకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల రిపోర్టర్స్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. తెలుగు భాషపై అవగాహన, వార్తలు వ్రాయగల సత్తా ఉన్న కొత్త వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

మరిన్ని వివరములకు: www.janamreporter.com

9398156948



సంపుటి: 01 | సంచిక: 178 | ఎడిటర్: మార్పు సాయికుమార్ | సోమవారం, 21 అక్టోబర్, 2024 | పేజీలు 08 | వేల రూ: 05/-

Published From Kurnool : Circulated at ‘Kurnool Srikakulam, VishakaPatanam, Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kadapa, Anantapuram, Hyderabad


# సీఎం రేవంత్ చేతికి 317 జీవో కమిటీ నివేదిక

- ఎన్నికల సమయంలో 317 జీవో బాధితులకు అండగా ఉంటామని కాంగ్రెస్ హామీ
- ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు నిష్ణాతులైన మేధావులతో సుదీర్ఘంగా చర్చించారు
- తుది నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు.
- దివ్యాంగులు, వితంతువులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి కొంత వెసులుబాటు



కేసీఆర్ ప్రభుత్వంలో 317 జీవో ఎన్నో వివాదాలకు కారణమైంది. స్కూళ్లలో పాఠాలు చెప్పాల్సిన ఉపాధ్యాయులు రోడ్డెక్కి నిరసనలు చేపట్టారు. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారు. ఎన్నికల సమయంలో 317 జీవో బాధితులకు అండగా ఉంటామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇచ్చిన మాట ప్రకారం, అధికారం చేపట్టాక సమస్య పరిష్కారం కోసం కేబినెట్ సబ్ కమిటీ వేసింది. తాజాగా, ఆ కమిటీ నివేదికను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేసింది.కేబినెట్ సబ్ కమిటీకి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధ్యక్షత వహించారు. సభ్యులుగా మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ వ్యవహరించారు.

# నగరంలోకి కొత్త దొంగల బ్యాచ్

- హైదరాబాద్ వాసులారా బీ అలర్ట్.
- వీళ్లు యమా డేంజర్ బ్రో..!
- అందరూ చూస్తుండగానే క్షణాల్లో నిలువు దోపిడి
- సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు గమనించగా ఈ గ్యాంగ్ గురించి బయటకు వచ్చింది.



# ఎంఎంటీఎసకు మార్గం సుగమం



- ‘ఘట్‌కేసర్-యాదాద్రి’ రైల్వేలైన్‌లో ముందడుగు
- టెండర్లు పూర్తి, త్వరలో పనుల ప్రారంభం
- వెల్లడించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి
- తగ్గనున్న రవాణా, ప్రయాణ భారం

# చికెన్ బిర్యానీలో ‘కప్ప’

- మసాలా పట్టించి మరీ ఉడికించారుగా..!
- ఏదో ఓ హోటల్‌లోనో, లేదా రెస్టారెంట్‌లోనో కాదు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఐఐటీలోని ఓ మెస్‌లో.
- అది చనిపోయి పూర్తిగా ఉడికిపోయిన స్థితిలో మసాలాతో కనిపిస్తోంది.
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



**హైదరాబాద్:** చికెన్ బిర్యానీ అంటే.. హైదరాబాద్ వాసులకే కాదు చాలా మందికి ఓ ఎమోషన్. ఏ చిన్న సంతోషకరమైన సందర్భం వచ్చినా దాన్ని బిర్యానీతో సెలెబ్రెట్ చేసుకుంటుంటారు. మటన్ బిర్యానీ, ప్రాన్స్ బిర్యానీ, ఫిష్ బిర్యానీ ఇలా ఎన్ని ఉన్నా.. చాలా మందికి చికెన్ బిర్యానీ అంటేనే ఇష్టం. అయితే.. చికెన్ బిర్యానీ రుచికరంగా రావాలంటే.. సాధారణంగా చికెన్‌తో పాటు లవంగాలు, యాలాకులు, దాల్చిన చెక్క లాంటి సుగంధద్రవ్యాలతో పాటు పుదీనా, కొత్తమీర వేసి.. పైనుంచి నెయ్యి వేస్తుంటారు.

# గవర్నర్ బండారు దత్తాత్రేయ కాన్వాయ్ కి ప్రమాదం

శంషాబాద్: అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ కాన్వాయ్ కి రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుండి ఢిల్లీ వెళ్లేందుకు శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు దత్తాత్రేయ కాన్వాయి తో బయలు దేరారు. అయితే కాన్వాయి కి ఒక వ్యక్తి అడ్డు రావడం తో ముందు కారు డ్రైవర్ సడన్ బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న మూడు వాహనాలు ఒకదానికి ఒకటి ఢీకొన్నాయి . ఈ ప్రమాదం లో దత్తాత్రేయ ఎటువంటి గాయాలు కాకుండా సురక్షితం గా బయట పడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు





# పోషకాహార లోపం పీడిస్తోంది

# జియోను వెనక్కి నెట్టిన బీఎస్ఎన్ఎల్.. మరికొద్ది రోజుల్లో




సెల్ ఫోన్ రీఛార్జ్ ధరలను జియో, ఎయిర్‌టెల్, వీఐ కంపెనీలు భారీగా పెంచేశాయి. దీంతో రీఛార్జ్ ధరలు దాదాపుగా రెట్టింపు అయ్యాయి. పెరిగిన ఈ రీఛార్జ్ ధరలతో సామాన్య మానవుడు ఉక్కిరిబిక్కిరవుతున్నాడు. దీంతో అతడి అడుగులు కేంద్ర ప్రభుత్వ సంస్థ బీఎస్ఎన్ఎల్ వైపు పడుతున్నాయి. ఎందుకంటే.. ఈ సంస్థ రీఛార్జ్ ధరలు చాలా తక్కువగా ఉన్నాయి. జియో, ఎయిర్‌టెల్, వీఐ కంపెనీలతో పోలిస్తే మాత్రం బీఎస్ఎన్ఎల్ రీఛార్జ్ ధరలు సగటు జీవికి అందుబాటులో ఉన్నాయనే చెప్పాలి. ప్రైవేట్ కంపెనీలు పెంచిన రీఛార్జ్ ధరలు తట్టుకోలేక లక్షలాది మంది ఇప్పటికే బీఎస్ఎన్ఎల్‌కు మారిపోయారు. మరోవైపు దేశంలోని అనేక నగరాల్లో బీఎస్ఎన్ఎల్ ఇప్పటికే.. తన 4 నెట్‌వర్క్ ప్రారంభించింది. తాజాగా 5 నెట్‌వర్క్ సేవలను సైతం ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తుంది. అందులోభాగంగా సంస్థ తన సేవలను మెరుగు పరచడం కోసం వేలాది కొత్త సెల్ టవర్లను ఏర్పాటు చేసింది. ఈ నేపథ్యంలో ప్రైవేట్ సెల్ కంపెనీలకు బీఎస్ఎన్ఎల్ గట్టి పోటీ ఇస్తుంది. ఎందుకంటే.. బీఎస్ఎన్ఎల్ 395 రోజుల రీఛార్జ్ ప్లాన్ ఉంది. ఈ ప్లాన్ ధర రూ. 2,399గా నిర్ణయించారు. ఈ ప్లాన్ తీసుకుంటే ప్రతి రోజు రూ. 6.57 ఖర్చు చేయవలసి ఉంటుంది. ఈ ప్లాన్‌లో అపరమిత కాల్స్ పొందడమే కాకుండా.. ప్రతి రోజు 2 జీబీ హై స్పీడ్ ఇంటర్నెట్‌ను సైతం పొందవచ్చు. అంతేకాకుండా.. ప్రతి రోజు 100 ఉచిత ఎస్ఎంఎస్‌లు సైతం పొందుతారు. ఇక ప్లాన్‌లో చాలా గేమ్స్ ఉచితంగా ఆడుకోవచ్చు. అలాగే ఎంటర్‌టైన్‌మెంట్‌తోపాటు బీఎస్ఎన్ఎల్ ట్యూన్స్ సబ్‌స్క్రిప్షన్ తదితర అనేక ప్రయోజనాలు సైతం పొందుతారు.

# నగరంలోకి కొత్త దొంగల బ్యాచ్

హైదరాబాద్ వాసులారా బీ అలర్ట్.. డేంజర్ దొంగల బ్యాచ్ మళ్లీ నగరంలో దిగింది. రెండేళ్ల క్రితం.. హైదరాబాద్‌లో అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ సంచలనం రేపగా.. ఇప్పుడు మరోసారి అదే స్టైల్‌లో దొంగతనాలు చేసే గ్యాంగ్ హల్ చల్ చేస్తోంది. తాజాగా.. మల్కాజిగిరిలో ఈ గ్యాంగ్ తన హస్తవాసిని ప్రయోగించింది. సాధారణ ప్రజల్లో కలిసిపోయి.. వారి దృష్టి మరల్చి.. అదే క్షణంలో నిలువుగా దోచేసి.. అక్కడి నుంచి పరారవటమే వీళ్ల స్టైల్. అచ్చంగా అలాగే పలు చోరీ కూడా చేశారు. ఆదివారం (అక్టోబర్ 20న) రోజున పొద్దుపొద్దునే.. ఆనంద్ బాగ్?లో ఇద్దరు వ్యక్తుల నుంచి చూస్తుండగానే మొబైల్ ఫోన్లు కొట్టేయటం ఇప్పుడు సర్వత్రా ఆందోళన కలిగిస్తోంది. ఈ చోరీలకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. ఉదయం పూట.. ఆనంద్ బాగ్‌లో పాల కోసం వెళ్లిన వ్యక్తిని టార్గెట్ చేసిన అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్.. అందరూ చూస్తుండగానే బాధితుని జేబులో నుంచి ఫోన్ కొట్టేసి.. క్షణాల్లోనే జంప్ అయిపోయారు. ఈస్ట్ ఆనంద్ బాగ్?లోని మార్కెట్?కు వెళ్లిన మరో బాధితుని దగ్గరి నుంచి కూడా మొబైల్ ఫోన్ కొటేశారు. ఇద్దరు బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. వాళ్లిద్దరు చెప్పిన వివరాల ప్రకారం ఆ రెండు గ్యాంగులు ఒకటేనని పోలీసులు అనుమానించి.. సీసీ కెమెరాలు పరిశీలించగా అసలు విషయం అర్థమైంది. అయితే.. ఈ గ్యాంగ్ పక్కా ప్లాన్ ప్రకారం మొబైల్స్ కొట్టేస్తున్నారు. సాధారణంగా.. కొంచె రద్దీగా ఉన్న ప్రదేశానికి ఈ గ్యాంగ్ వెళ్తుంది. అక్కడే ఓ వ్యక్తిని ఎంచుకుంటుంది. సాధారణ ప్రజల్లాగే ఆ రద్దీలో ఇద్దరు కలిసిపోతారు. వాళ్లు టార్గెట్ చేసిన వ్యక్తి దగ్గరకి వెళ్తారు. ఒకడేమో జేబులో నుంచి డబ్బులు తీసి ఓ నోటు కింద పడేసి.. "మీ డబ్బులు కింద పడ్డాయి" అని చెప్పి ఆ వ్యక్తి దృష్టిని మరల్చుతాడు. కిందికి వంగి డబ్బులు తీసుకునే సమయంలో.. మరొకడు బాధితుని జేబులో నుంచి ఫోన్ అయితే ఫోన్, పర్స్ అయితే పర్స్‌ను దర్జాగా తీసుకుని మెల్లగా జారుకుంటాడు. తన మొబైలో, పర్సో పోయిందని తెలుసుకునేలోపు.. వీళ్లిద్దరూ దూరంగా రెడీగా ఉన్న బైక్ ఎక్కి జంప్ అవుతారు. ఈ అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ వరుస చోరీల నేపథ్యంలో.. హైదరాబాద్ వాసులు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు? సూచిస్తున్నారు. అయితే.. రెండేళ్ల క్రితం కూడా అచ్చంగా ఇలాగే అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్ సంచలనం సృష్టించింది. 2022లో తక్కువ ధరకు గోల్డ్ అమ్మకాల పేరుతో అరకోటికిపైగా కొట్టేసిన అటెన్షన్ డైవర్షన్ గ్యాంగ్?ను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు.

# పోషకాహార లోపం పీడిస్తోంది

విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి చెందిన ట్టు. అందుకోసం ప్రభుత్వాలు విద్యార్థుల ఆరోగ్య రక్షణపై దృష్టిసారించా యి. అందులో భాగంగా వారికి ప్రభు త్వం ఆరోగ్య పరీక్షలు చేయిస్తోంది. అయితే ఈ పరీక్షల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. జిల్లాలో సుమారు 20వేల మంది విద్యార్థులు పోషకాహార లోపంతో ఏర్పడిన రక్తహీనతతో బాధపడుతున్నారు. అంతేగాక 10వేల మంది విద్యార్థులు పలు రకాల వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ అంగన్‌వాడీ కేంద్రాలతో పాటు పాఠశాలలు, కళాశాల విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమానికి (ఆర్‌బీఎసకే) రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దీని అమలుకు సంచార వైద్య బృందాలను ఏర్పాటు చేసింది. ఒక్కో బృందంలో ఇద్ద రు వైద్యులతో పాటు మరో ఇద్దరు ఆరోగ్య సిబ్బంది ఉంటా రు. వీరంతా ప్రతీపనిదినంలో వారికి కేటాయించిన ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో ఒక్కోబృందం కనీసం 120మంది విద్యార్థులకు ఆరో గ్యపరీక్షలు నిర్వహిస్తుంది. ఈపరీక్షల్లో విద్యార్థులకు ఏవై నా వ్యాధులను గుర్తిస్తే వాటి తీవ్రతను బట్టి సంబంధిత పీహెచ్‌సీలు,ఏరియా ఆస్పత్రులు, జిల్లా కేంద్రంలోని ప్రభు త్వ జనరల్ ఆస్పత్రి, రాష్ట్ర ఆస్పత్రులకు వైద్య చికిత్సల నిమిత్తం పంపుతారు. అయితే ఈ బృందాలు నిర్వహించిన పరీక్షల్లో ఎక్కువ మంది విద్యార్థులు రక్తహీనత (అనీమియా)తో ఇబ్బందులు పడుతున్నట్టు గుర్తించాయి. 20 వేలమందిలో రక్తహీనత జిల్లాలో రక్తహీనత తో విద్యార్థులు బాధపడుతున్నారు. ప్రధానంగా 12-16 ఏళ్ల బాలికల్లో రక్తహీనత ఉంది. ప్రతీ ఆరుగురిలో ఒకరు రక్తహీనతతో బాధపడుతున్నట్లు సమాచారం. సాధారణంగా హిమోగ్లోబిన్ 7 నుంచి 8గ్రాములు ఉండాలి. అయితే విద్యార్థుల్లో 7గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ ఉంది. రక్తహీనతను అధిగమించేందుకు విద్యార్థులకు సరైన అవగాహన కల్పించడంలేదనే ఆరోపణలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 20వేల మంది విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నారు. రక్తహీనత కారణంగా విద్యార్థుల్లో ఎదుగుదల లోపిస్తోంది. అంతేగాక వారు విద్యాభ్యాసంలో వెనకబడిపోతున్నారు. తరుచూ నీరసంగా ఉంటూ, వారి పనులు వారు చేసుకోలేకపోతున్నారు. అంతేగాక ఇన్‌ఫెక్షన్‌కు గురవుతున్నారు. నెలసరి ఉండే బాలికల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉంటోంది.

### జిల్లాలో తొమ్మిది సంచార వైద్యబృందాలు

జిల్లా పరిధిలో రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం కింద విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించేందుకు తొమ్మిది సంచార వైద్య బృందాలు ఉన్నాయి. ఒక్కో వైద్య బృందంలో ఒక ఆయుర్వేద, ఒక అల్లోపతి వైద్యుడితో పాటు ఒక మహిళా ఆరోగ్య కార్యకర్త, ఫార్మసిస్ట్ ఉంటారు. వీరు ప్రతిరోజు వారికి కేటాయించిన ప్రాంతంలో 120 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తం 38 రకాల వ్యాధులకు సంబంధించిన పరీక్షలను వీరు నిర్వహిస్తారు. అందులో స్థానికంగా చికిత్స అందించే వ్యాధులకు చికిత్సలు చేసి వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉంటే తక్షణ వైద్య సేవల కోసం పీహెచ్‌సీలు, ఏరియా ఆస్పత్రులు, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి విద్యార్థులను పంపిస్తారు.

### రక్షణ చర్యలు తీసుకోవాలి

రక్తహీనతతో బాధపడుతున్న వారు దాన్ని అధిగమించేందుకు చర్యలు చేపట్టాల్సి ఉ ంది. అందుకోసం ప్రభుత్వం అన్ని పీహెచ్‌సీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో ఐరన్ ఫోలిక్‌యాసిడ్ మాత్రలను విద్యార్థులకు ఉచితంగా అందజేస్తోంది. ఇవేగాక మంచి పోషకాహారాన్ని విద్యార్థులు తీసుకోవాల్సి ఉంది. ఐరన్ ఎక్కువగా ఉండే కర్జూరాలు, యాపిల్స్, బీట్‌రూట్, మాంసం, పప్పు ధాన్యాలను ఎక్కువగా తీసుకుంటే రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరిగే అవకాశం ఉంటుంది.

### 10వేల మందికి వివిధ వ్యాధులు

జిల్లా పరిధిలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో వివిధ వ్యాధులతో బాధపడుతున్న విద్యార్థులు 10వేల మందికి పైగా ఉన్నారు. ఆర్‌బీఎసకే కార్యక్రమం కింద జిల్లాలోని 1,196 అంగన్‌వాడీ కేంద్రాలు, 30 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 1,055 పాఠశాలల్లో 2,17,677 మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అందులో పౌష్ఠికాహార లోపంతో 3,771 మంది, సాధారణ వ్యాధులైన దగ్గు, జలుబుతో 2,346 మంది, చర్మవ్యాధులతో 807మంది, దంత సమస్యలతో 611 మంది, దృష్టి లోపంతో 995 మంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా నెలసరి సమస్యలతో 298 మంది, గుండె సమస్యలతో 79మంది, నరాల వ్యాధులతో 77మంది, వినికిడి లోపంతో 70మంది, మూత్ర సంబం??ధిత వ్యాధులతో 91 మంది, పుట్టుకతో వినికిడి లోపంతో 34 మంది, సరైన ఎదుగుదల లేక 931 మంది, వంకర పాదాలతో 45 మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వీరితో పాటు మరో 102 మంది విద్యార్థులు మానసిక దివ్యాంగులుగా ఉన్నారు.

### విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నాం : డాక్టర్ కోటి రత్నం, ఆర్‌బీఎసకే జిల్లా కోఆర్డినేటర్

ఆర్‌బీఎసకే కార్యక్రమం ద్వారా ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు రక్తహీనతపై అవగాహన కల్పిస్తున్నాం. అంతేగాక విద్యార్థులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. ఈ పరీక్షల ద్వారా కొంతమంది విద్యార్థులు వివిధ వ్యాధులతో బాధపడుతున్నట్లు గుర్తించాం.

వారందరికీ దశల వారీగా మెరుగైన వైద్య చికిత్సలు చేయిసున్నాం. ఇప్పటికే కొంతమంది విద్యార్థులకు వైద్య చికిత్సలు పూర్తిచేశాం. విద్యార్థులు పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటే వ్యాధులను దూరం చేసుకోవ చ్చు.

# ఎంఎంటీఎసకు మార్గం సుగమం

యాదాద్రి): యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకు నే భక్తులకు కేంద్ర ప్రభుత్వం తీపికబురు చెప్పింది. ఘట్‌కేసర్ నుంచి రాయగిరి(యాదాద్రి) రైల్వేస్టేషన్ వరకు ఎంఎంటీఎస్ (హైదరాబా ద్ మల్టీ మోడల్ ట్రాన్స్‌ఫోర్ట్ సిస్టం) సేవలను పొడగిస్తామని, అందుకు సంబంధించిన టెండ ర్ల ప్రక్రియ పూర్తయిందని ఆదివారం కేంద్ర మంత్రి చర్లపల్లిలో నూతనంగా నిర్మించిన టెర్నినల్ ప్రారంభంలో వెల్లడించారు. దీంతో త్వరలో ఎంఎంటీఎస్ పనులు ప్రారంభంకానున్నాయి. ఎంఎంటీఎస్ సేవల విషయం ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉండగా, టెండర్లు పూర్తికావడంతో పనులు ముందుకు సా గనున్నాయి. యాదాద్రితో పాటు కొమరవెల్లి మల్లన్న ఆలయానికి సమీపంలో నూతన రైల్వే స్టేషన్ నిర్మాణం చేపట్టనున్నారు. రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ పూర్తయ్యాక యాదాద్రికి, కొమురవెల్లికి ప్రత్యేక ట్రైన్లు నడవనున్నాయి. యాదగిరిగుట్టకు ఎంఎంటీఎస్ రైల్‌ను నడపాలని భక్తులు కొన్నేళ్లుగా డిమాండ్ చేస్తున్నారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణం, విస్తరణ పనులు 2016 లో ప్రారంభమయ్యాయి. భక్తుల కోసం ఘట్‌కేసర్ వరకు ఉన్న ఎంఎంటీఎస్ సేవలను రాయగిరి రైల్లేస్టేషన్ వరకు విస్తరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రైల్వేలైన్ నిర్మాణానికి 2016-17లో రూ.330కోట్లతో ప్రతిపాదనలు రూపొందించింది. రెండోదశ విస్తరణ సమగ్ర అంచనా వ్య యానికి అప్పటి ప్రభుత్వం సూత్రపాయంగా అంగీకారం తెలిపింది. ఎంఎంటీఎస్ విస్తరణకు అయ్యే ఖర్చులో మూ డింట రెండోవంతు వ్యయం భరించేందుకు రాష్ట్ర ప్రభు త్వం ముందుకు వచ్చింది. అయితే గత రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేకపోవడంతో విస్తరణ పనుల ను రైల్వేశాఖ పెండింగ్‌లో పెట్టింది. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు ఎంఎంటీఎస్ కొనసాగుతుండగా, అక్కడి నుంచి యాదాద్రికి కొత్తగా మూడోలైన్ ఏర్పాటుచేయాల్సి ఉంది. భక్తుల సౌకర్యార్థం ఘట్‌కేసర్-రాయగిరి వర కు ఎంఎంటీఎస్‌ను విస్తరించాలని ఈ ప్రాంత ప్రజాప్రతినిధులంతా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. చివరికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ వాటా లేకుండానే ఎంఎంటీఎస్ సేవలు విస్తరిస్తామని 2023లో ప్రకటించింది. దీంతో ఈ సేవల విస్తరణపై అడుగు ముందుకు పడింది. భూసేకరణకు నోటిఫికేషన్ జారీచేసింది. భూసేకరణ పూర్తి కాగానే రైల్‌వికాస్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌బీఎన్‌ల్) ద్వారా పనులు చేపట్టనున్నారు.

### మార్గం సుగమం

యాదగిరిగుట్టకు భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సికింద్రాబాద్ నుంచి ఖాజీపేట్ వైపు ఇప్పటివరకు రెండు లైన్ల మా ర్గం మాత్రమే ఉంది. ఇటు నుంచి ఉత్తర భారతదేశంతో పాటు విజయవాడ, గుంటూరు, విశాఖపట్నం వైపు వెళ్లే రైళ్లతో స్టేషన్లు కిటకిటలాడుతుంటాయి. ఈ నేపథ్యంలో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహస్వామి భక్తులను దృష్టిలో పెట్టుకుని ఎంఎంటీఎస్ సేవలు విస్తరించేందుకు కేంద్ర రైల్వేశాఖ ముందుకు వచ్చింది. దీంతో ఘట్‌కేసర్-రాయగిరి వరకు ఎంఎంటీఎస్ మూడో రైల్వేలైన్ నిర్మాణం ఏడేళ్లుగా పెండింగ్‌లో ఉండగా, ఈ పనుల ప్రారంభానికి మార్గం సుగమమైంది. సౌత్‌సెంట్రల్ రైల్వే అధికారులు రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం మొత్తం 33కిలోమీటర్లకు సుమారు 60ఎకరాల భూమిని సేకరించాల్సి ఉంది. రైల్వే లైన్ ఏర్పాటుచేయాలంటే భూసేకరణ ప్రధానం. ఘట్‌కేసర్ నుంచి రాయగిరి వరకు భూసేకరణ చేపట్టేందుకు ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. రైల్వేలైన్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం నుంచి ప్రారంభమవుతుంది. బీబీనగర్, భువనగిరి మండలాల పరిధిలోని పలు గ్రామాల మీదుగా ఈ రైల్వే మార్గం ఏర్పాటు కానుంది. ఎంఎంటీఎస్ రైల్వేలైన్‌తో వ్యవసాయ భూములు, ప్లాట్లు కోల్పోనున్న బాధితులకు పరిహారంపై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది.

### తగ్గనున్న ప్రయాణ, రవాణా భారం

స్వామివారిని ప్రతీ రోజు వేల సంఖ్యలో భక్తులు దర్శించుకొని మొక్కు చెల్లిస్తున్నారు. రాష్ట్ర రాజధానికి కూతవేటు దూరంలో ఉన్న ఈ పుణ్యక్షేత్రానికి నగరం నుంచే ఎక్కువ మంది భక్తులు వస్తుంటారు. ప్రస్తుతం రోడ్డు మార్గంలోనే భక్తులు ఇక్కడికి వస్తుండగా, నగరం లో విపరీతమైన ట్రాఫిక్ కారణంగా గంటన్నరకు పైగా నే సమయం హైదరాబాద్ నగరం దాటేందుకే పడుతోంది. నగరం దాటిన తర్వాత మరో రెండుగంటలు, మొత్తంగా నాలుగైదు గంటలు ప్రయాణానికే పోతోంది. బస్సుల్లో, ప్రైవేట్ వాహనాల్లో అధిక మొత్తం చార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంఎంటీఎస్ సేవ లను విస్తరించనుండటంతో భక్తులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. రవాణా భారంతోపాటు దూరం కూడా తగ్గనుంది. ప్రస్తుతం మౌలాలి నుంచి ఘట్‌కేసర్ వరకు 21కిలోమీటర్ల మేర కొత్తగా రెండు ఎంఎంటీఎస్ లైన్లు అందుబాటులోకి వచ్చాయి. ఘట్‌కేసర్ నుంచి మరో 33కిలలోమీటర్లు మేర కొత్తలైన్ ఏర్పాటుచేస్తే హైదరాబాద్ నగరం నుంచి కేవలం రూ.20 టిక్కెట్‌తో గంటలోపే యాదాద్రికి చేరుకునే అవకాశం ఉంది.

# సీఎం రేవంత్ చేతికి 317 జీవో కమిటీ నివేదిక

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో పాటు నిష్ణాతులైన మేధావులతో సుదీర్ఘంగా చర్చించారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల అభిప్రాయాలను సేకరించారు. వినతుల రూపంలో ప్రత్యక్షంగా, వెబ్‌సైట్ ద్వారా అప్లికేషన్స్‌ను స్వీకరించి సమస్య పరిష్కారం అయ్యేలా రిపోర్ట్ సిద్ధం చేశారు. తుది నివేదిక పత్రాలను సీల్డ్ కవర్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి అందజేశారు. ఈమధ్య 317 బాధితులను గాంధీ భవన్‌కు పిలిచి మాట్లాడారు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్. త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. 317 జీవో తీసుకొచ్చిన వారే ఇప్పుడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. పలు కారణాల వల్ల సమస్య పరిష్కారం వాయిదా పడిందని, కమిటీ అనేక అంశాలపై అధ్యయనం చేస్తోందని అన్నారు. ఇది జరిగిన కొద్ది రోజులకే తుది నివేదికను సిద్ధం చేసి సీఎంకు అందించింది కేబినెట్ సబ్ కమిటీ. కేసీఆర్ పాలనలో కొత్త జోన్ల వ్యవస్థ అమల్లోకి వచ్చాక, కొత్త జిల్లాలకు, జోన్లకు, మల్టీ జోన్లకు ఉద్యోగులను సర్దుబాటు చేశారు. ఈ క్రమలోనే 2021 డిసెంబర్ 6న 317 జీవోను జారీ చేశారు. దీనివల్ల పాత జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలోని ఉద్యోగులు, కొత్త జిల్లాలు, జోన్లు, మల్టీ జోన్లలో తాము కోరుకున్న చోటకు వెళ్లే ఆప్షన్ ఇచ్చారు. సీనియారిటీ కండిషన్ పెట్టారు. దివ్యాంగులు, వితంతువులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారికి కొంత వెసులుబాటు కల్పించారు. అయితే, దీనివల్ల స్థానికత సమస్య ఏర్పడింది. గతంలో సొంత జిల్లా నుంచి వేరే జిల్లాకు బదిలీ అయితే, కొన్నాళ్లకైనా సొంత జిల్లాకు వెళ్తామన్న ఆలోచన చేసేవారు ఉద్యోగులు. కానీ, 317 జీవోతో పర్మినెంట్‌గా కొత్త జిల్లాలకు వెళ్లాల్సి వస్తుందని, సొంత ఏరియాల్లో కాకుండా పరాయి జిల్లాల్లోనే బతకాల్సి వస్తుందని ఉద్యోగులు నిరసన బ్టాట పట్టారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

# చికెన్ బిర్యానీలో 'కప్ప'

కానీ.. ఈ మధ్య మాత్రం జెర్రిలు, కప్పలు కూడా వేస్తున్నారు. ఇటీవలే.. తెలంగాణలోని ఓ ప్రముఖ రెస్టారెంట్‌లో బిర్యానీలో జెర్రి ఉడకిన ఘటన వెలుగు చూడగా.. ఇప్పుడు ఏకంగా కప్పను వేసి ఉడికించిన ఘటన వెలుగులోకి వచ్చింది. అది ఏదో ఓ హోటల్‌లోనో, లేదా రెస్టారెంట్‌లోనో కాదు.. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఐటీలోని ఓ మెస్‌లో. కాగా.. ఈ విషయం కాస్త ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గచ్చిబౌలి ఐఐటీలోని కదంబ మెస్‌లో విద్యార్థులకు బుధవారం (అక్టోబర్ 17న) రోజున బిర్యానీ పెట్టారు. అయితే.. ఓ విద్యార్థికి వడ్డించిన బిర్యానీలో చికెన్ పీస్‌తో పాటు కప్ప కూడా వచ్చింది. అది చూసి ఒక్కసారిగా విద్యార్థికి కడుపులోని పేగులు దేవేసినంత పనైంది. అయితే.. బిర్యానీ వండిన తర్వాత.. వడ్డించే గ్యాప్‌లో దారితప్పి వచ్చిన కప్ప అందులో పడిందనుకుందామా అంటే.. అది చనిపోయి పూర్తిగా ఉడికిపోయిన స్థితిలో మసాలాతో కనిపిస్తోంది. దీన్ని బట్టి ఆ కప్ప కూడా బిర్యానీతో పాటే ఉడికినట్టుగా తెలుస్తోంది. అంటే.. చికెన్‌తో పాటే ఆ కప్పను కూడా మసాలాతో కలిపి ధమ్ పెట్టినట్టుగా అర్థమవుతోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలు ఇప్పుడు.. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. దీంతో.. విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిర్యానీలో మొన్నటివరకు బొద్దింకనో, ఈగలో, దోమలో వచ్చాయంటే.. ఏదో కనిపించలేదేమో వచ్చాయని సర్ధిచెప్పుకుంటే.. ఇప్పుడు ఏకంగా కప్పే దర్శనమివ్వటం అందరినీ అవాక్కయ్యేలా చేస్తోంది. ఇది కచ్చితంగా మెస్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి నిదర్శనమే. బిర్యానీలో ఓ కప్పను ఉడికించారంటే ఎంత జాగ్రత్తగా భోజనాలు వండుతున్నారన్నది ఇట్టే తెలిసిపోతోంది. ఇంత నిర్లక్ష్యంగా ఉన్న మెస్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలతో.. విద్యార్థుల ఆరోగ్యాలు ఏమైపోవాలని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిర్యానీలో కప్ప ప్రత్యక్షమైన ఫొటోను తోటి విద్యార్థులు ట్విటర్‌లో షేర్ చేశారు. మెస్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ఫుడ్‌సేఫ్టీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇప్పటికే కాలేజీలు, స్కూళ్లలోని మెస్‌లలో నాణ్యత పాటించట్లేదని.. నాసిరకమైన బియ్యం, పప్పులతో పాటు కుళ్లిపోయిన కూరగాయలతో భోజనాలు తయారు చేస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అందుకు నిదర్శనంగా.. నిత్యం ఎక్కడో ఓ చోట విద్యార్థులు ఆనారోగ్యానికి గురవుతూ ఆస్పత్రుల పాలవుతున్నా ఘటనలు. కాగా.. ఇప్పుడు ఏకంగా బిర్యానీలో కప్ప ప్రత్యక్షమవటంతో.. సిబ్బంది నిర్లక్ష్యం మరోసారి తేటతెల్లమైంది.

# కశ్మీరీయేతరులే లక్ష్యంగా ఉగ్రదాడి.. ఇద్దరు మృతి

**ఉగ్రవాదుల కోసం వేట..**

**తీవ్రంగా ఖండించిన ముఖ్యమంత్రి**

**జమ్మూ కశ్మీర్, అక్టోబర్ 20:** గందర్‌బల్‌లోని సోనామార్గ్‌లో ఉగ్రవాదులు రెచ్చిపోయారు. పౌరులపై దాడులకు తెగబడ్డారు. ఉగ్రమూకల దాడిలో ఇద్దరు కశ్మీరీయేతరులు ప్రాణాలు కోల్పోగా.. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. జిల్లాలోని గుండ్ ప్రాంతంలో టన్నెల్ నిర్మాణంలో పనిచేస్తున్న ఓ ప్రైవేట్ కంపెనీ క్యాంపు వద్ద ఉన్న కార్మికులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపారని అధికారులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో ముగ్గురికి గాయాలైనట్లు తెలిపారు. ఉగ్రవాదుల దాడిపై సమాచారం అందుకున్న భద్రతా బలగాలు.. ఆ ప్రాంతాన్ని ముట్టడించాయి. భారీగా మోహరించిన భద్రతా బలగాలు.. ఉగ్రవాదులను పట్టుకునేందుకు వేట కొనసాగిస్తున్నాయి.

జమ్మూకశ్మీర్‌లో ఇటీవలి కాలంలో ఉగ్రవాదులు మరింత రెచ్చిపోతున్నారు. పౌరులే లక్ష్యంగా దాడులు చేసి హతమార్చిన ఘటనలు తరచూ చోటుచేసుకుంటున్నాయి. రెండు రోజుల క్రితం షోపియాన్‌లో ఉగ్రవాదులు ఇలాంటి దాడికే తెగబడ్డారు. అక్కడ కాశ్మీరీయేతర యువకుడిని కాల్చి చంపారు. గందర్‌బల్‌లోనూ ఇద్దరు కాశ్మీరీయేతర కార్మికులను ఉగ్రవాదులు హతమార్చారు. ఈ ఘటన జరిగి 48 గంటలు గడవక ముందే.. ఇప్పుడు మరో ఘటన చోటు చేసుకోవడం కలకలం రేపుతోంది. కశ్మీరీయేతరులే లక్ష్యంగా ఉగ్రవాదులు జరిపిన దాడులను భద్రతా బలగాలు సీరియస్‌గా తీసుకున్నాయి. ఉగ్రవాదులను ఏరివేసేందుకు ఘటన జరిగిన ప్రాంతాన్ని చుట్టుముట్టాయి. ఉగ్రవాదులు తప్పించుకోకుండా.. దేగకన్నుతో వేట సాగిస్తున్నారు. ఉగ్రమూకలను ఏరివేసేందుకు పకడ్బందీగా ముందుకు కదులుతున్నారు. ఇందుకోసం భారీ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా స్పందించారు. ఉగ్రవాదుల దాడిని ఖండించారు. ఉగ్రవాదుల దాడిని పిరికిపందల చర్యగా అభివర్ణించారు. నిరాయుధ, అమాయక ప్రజలపై జరిగిన దాడిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని సీఎం అన్నారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. విపక్ష పార్టీలు సైతం ఈ దాడిని తీవ్రంగా ఖండించాయి. ఉగ్రవాదులను ఉక్కుపాదంతో అణచివేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం

**రేపల్లె అక్టోబర్ 20 జనం రిపోర్టర్** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అధికారులు ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా వాతావరణ శాఖ అధికారులు మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి రెండు రోజుల్లో వాయుగుండంగా మారే ప్రమాదం ఉందన్నారు ఈనెల 23 నాటికి తుఫాన్‌గా మారే అవకాశం ఈనెల 24,25 తేదీల్లో ఉత్తరాంధ్రలో వర్షాలు కురుస్తాయని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు గంటకు 45-65 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు




# బంగాళాఖాతంలో మరో అల్పపీడనం






**రేపల్లె అక్టోబర్ 20 జనం రిపోర్టర్** బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ అధికారులు ఆదివారం తెలియజేశారు. ఈ సందర్భంగా వాతావరణ శాఖ అధికారులు మాట్లాడుతూ రానున్న 24 గంటల్లో బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి రెండు రోజుల్లో వాయుగుండంగా మారే ప్రమాదం ఉందన్నారు ఈనెల 23 నాటికి తుఫాన్‌గా మారే అవకాశం ఈనెల 24,25 తేదీల్లో ఉత్తరాంధ్రలో వర్షాలు కురుస్తాయని పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారూ గంటకు 45-65 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల హెచ్చరికలు జారీ చేశారు

# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక

**– పేదింటి ఆడబిడ్డలు నా కుటుంబం జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్**



**కాకినాడ జిల్లా, జగ్గంపేట, జనం రిపోర్టర్ ,అక్టోబర్ 20:** నియోజకవర్గంలో నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పేదింటి ఆడబిడ్డలకు పెళ్లి కానుక 20 వేల రూపాయలు పెళ్లి కుమార్తె తల్లిదండ్రులకు ఆసరాగా అందిస్తామని జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ అన్నారు. పేద కుటుంబాలలో ఆడబిడ్డల వివాహ సమయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆర్థికంగా ఆదుకుంటుందని నవీన్ తెలిపారు. ప్రతి పేద ఇంటి ఆడబిడ్డ తమ కుటుంబ సభ్యురాలిగా భావించి నేను ఇచ్చిన హామీ మేరకు స్వయంగా వివాహ వేదిక వద్ద అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గంలో తూచా తప్పకుండా అమలు చేస్తామని అన్నారు. జగ్గంపేట మండలం గుర్రం పాలెం గ్రామంలో బి. సత్యనారాయణ నాగమణి దంపతుల కుమార్తె వరలక్ష్మి నాగం మణికంఠ స్వామి ల వివాహ వేడుకకు హాజరైన జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ నూతన దంపతులకు 20 వేల రూపాయలు చెక్కును అందించారు. పేద ఇంటి ఆడబిడ్డ పెళ్ళికి 9 రోజుల ముందు ఫౌండేషన్ కార్యాలయంలో వివరాలు నమోదు చేసుకుని తెలియజేస్తే సహాయాన్ని అందిస్తామని ఫౌండేషన్ కమిటీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల నవీన్ మిత్రబృందం. రేఖ బుల్లి రాజు గుర్రంపాలెం కుటమి నాయకులు, జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాచన్నగూడెంలో ఇంకా వైసీపీ ప్రభుత్వమే నడుస్తుంది టిడిపి గ్రామ ప్రెసిడెంట్ పులి మోల శివాజీ



**జనం రిపోర్టర్ జీలుగుమిల్లి** ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గత ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా మనస్థాపనతో గ్రామస్థాయిలో ప్రజల వద్దకు వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని తెలుగుదేశం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ పులిమోల్ శివాజీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లంకాలపల్లి, గోపాలపురం, జిల్లేలగూడెం,తాటి రామన్నగూడెం, రాచన్నగూడెం, గ్రామాల్లోని ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో ప్రజలు కూటమి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకునేందుకు వంద రోజులు పూర్తి చేసుకుని కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనుల్లో ఉన్నప్పటికీ ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందుతున్నారు.కనీసం గ్రామస్థాయి పార్టీ నాయకులైన పట్టించుకోకుండా వైయస్సార్ పార్టీకి చెందిన పంచాయతీ సర్పంచ్ నిర్ణయాలకే పనులు చేసే విధంగా సచివాలయ సిబ్బంది కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిసి రోడ్లు శంకుస్థాపన లో కనీసం కూటమి సభ్యులను కలుపుకోకపోవడం వల్ల మనస్థాపన చెందుతున్నామన్నారు. జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము దృష్టికి తీసుకెళ్లినప్పటికీ కూడా పట్టించుకోకపోవడంతో ఏకపక్ష నిర్ణయాల వల్ల పంచాయతీలో సమస్యలు సృష్టించే విధంగా తయారయిందన్నారు. కూటమి ప్రభుత్వానికి సంబంధంలేని వైయస్సార్ పార్టీ సర్పంచ్ హవా ఏంటి అని వారు ప్రశ్నిస్తున్నారు.ఇది సమస్యను తక్షణమే ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ దృష్టికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టికి తీసుకెళ్తామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి

**– బండి రజని కుమార్**



**హసన్ పర్తి మండలం అక్టోబర్ 20 జనం రిపోర్టర్** ఈరోజు హసన్ పర్తి మండల కేంద్రంలో ప్రధాన రహదారిపై భారత రాష్ట్ర సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు హసన్ పర్తి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు బండి రజని కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవ్వవలసిన వర్షాకాలపు రైతు భరోసా 15 వేల రూపాయలుఇవ్వకుండా ఎగగొట్టిన తీరును నిరసిస్తూ భారత రాష్ట్ర సమితి శ్రేణులుపెద్ద ఎత్తున ధర్నా రాస్తారోకో చేశారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి బండి రజని కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల హామీలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పి రైతు ఓట్లతో గద్దెనెక్కి తీరా రైతులను విస్మరించడం చాలా బాధాకరం శోచనీయమని పేర్కొంటూ, ఏదైతే ఈ ప్రభుత్వం రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చిందో వెంటనే ఈ ఖరీఫ్ సీజన్ లోనే రైతు భరోసా కింద ఇవ్వవలసిన 15వేల రూపాయలు వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో రైతులందరినీ కూడగట్టి రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి 66వ డివిజన్ అధ్యక్షుడు పావుశెట్టి శ్రీధర్, ఆత్మకూర్ మాజీ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, టిఆర్ఎస్ నాయకులు చాతల వేణుగోపాల్, నదునూరి నాగరాజు,దికొండ బిక్షపతి, కుమారస్వామి, జనగాం శరత్, బోడ యుగంధర్,రాకేష్, ప్రశాంత్ రెడ్డి, జన్ను కిషన్ నలిగేటి సాంబయ్య ,వెలు సోజ్ రవి, ,ఇమ్మడి ఎల్ల స్వామి బిల్లా రఘు ,పెద్ద ఎత్తున నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు ప్రవర్తన మార్చుకోకుంటే కఠిన చర్యలు



**రేపల్లె అక్టోబర్ 20 జనం రిపోర్టర్** రేపల్లె డివిజన్ పరిధిలోని రౌడీ షీటర్లు ప్రవర్తన మార్చుకొని సత్ప్రవర్తన కలిగి ఉండాలని లేనిపక్షంలో ఇబ్బందులు ఎదుర్కొంటారని రేపల్లె డిఎస్పి ఆవుల శ్రీనివాసరావు స్పష్టం చేశారు ఆదివారం రేపల్లె సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ గారైన డి.ఎస్.పి ఆవుల శ్రీనివాసరావు రేపల్లె పోలీస్ స్టేషన్ మరియు రేపల్లె రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీషీటర్లను కౌన్సిలింగ్ ఇచ్చి వారి ప్రవర్తన పై నిఘా ఉంచామని ఏమైన నేరాలకు పాల్పడిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించినారు సత్ప్రవర్తన కలిగి జీవించాలని సూచించారు ఈ కార్యక్రమంలో డిఎస్పీ గవెంట రేపల్లె పట్టణ సిఐ మల్లికార్జునరావు రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు మరియు రేపల్లె రూరల్ పరిధిలోని ఎస్ఐలు పాల్గొన్నారు

# అధికారుల నిర్లక్ష్యం..ప్రజలకు ప్రాణసంకటం...!!

**– మూల మలుపులో రోడ్డు పక్కన ప్రమాదకరంగా మారిన పిచ్చి మొక్కలు...!!**

**– ప్రమాదం జరిగితే కానీ స్పందించారా..? అంటున్నా వాహనదారులు..!!**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి :అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)** పంచాయతీ కార్యదర్శిని,రోడ్లు భవనాల శాఖ అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది. నవాబ్ పేట్ మండలం గొల్లగూడ గ్రామ ప్రధాన రహదారిలో రోడ్డు ఇరువైపులా పిచ్చి మొక్కలు దర్శనమిస్తున్నాయి.వాహనచోదకులకు రోడ్ల మలుపులు గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పిచ్చి మొక్కలు తొలగించాల్సిన పంచాయతీ శాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో రోడ్లపై ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.అసలే వర్షాకలు ఏడప దడప పడడంతో రోడ్లకు ఇరువైపులా పిచ్చి (గడ్డి)మొక్కలుభారీగా పెరిగింది. వీటికి తోడు మూలమాపులు ఉండడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని వాహనదారులు వాపోతున్నారు.ఒకవైపు పిచ్చి మొక్కలు, మూలమలుపు మరోవైపు గుంతలు పడ్డ రోడ్లు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. ఈ సంవత్సరం పిచ్చి మొక్కలను తొలగించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వాహన చోదకులు, పాదచారులు ఆరోపిస్తున్నారు.రోడ్లు మరమ్మతులు చేయకపోవడంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు.ప్రమాదం జరిగే వరకు చూడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన పిచ్చి మొక్కలను, రోడ్డు గుంతలను మరమ్మత్తులు చేయించాలని వాహనదారులు,పాదచారులు కోరుతున్నారు.



# పల్లె పండుగ కార్యక్రమాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం

**– చందర్లపాడులో స్థానిక నేతలు, అధికారులతో కలసి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోటి రూపాయల అభివృద్ధి పనులకు భూమిపూజ**

**– గ్రామాలలో సదుపాయాల కల్పనతోనే అభివృద్ధి సాధ్యం**

**– పల్లె పండుగతో గ్రామాలు, పల్లెలలో నూతన వెలుగులు సంతరించుకున్నాయి**

**– ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**





**జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, అక్టోబర్ 20 :** పల్లెలు ప్రగతి పథంలో నడిపించేందుకు గాను కూటమి ప్రభుత్వం 'పల్లె పండగ' నిర్వహిస్తోందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కేంద్రంలో ఆదివారం పల్లె పండగ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు ఒక కోటి రూపాయల రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి చంద్రబాబు అజెండా అని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులతో గ్రామాలలో పండుగ వాతావరణం నెలకుందన్నారు. పల్లె పండుగతో గ్రామాలు, పల్లెలలో నూతన వెలుగులు సంతరించుకుంటాయని పేర్కొన్నారు. మండలంలో రూ. 5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషకరమని తెలిపారు. గ్రామాలలో సదుపాయాల కల్పనతోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా సౌమ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, గ్రామ మండల పార్టీ నేతలు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జూలపల్లిలో రైతులకు మద్దతుగా ధర్నా

**– సీఎం రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా**

**– డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**

**– పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.**





తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఆదేశానుసారం జూలపల్లి మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలియజేసి అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా రఘువీర సింగ్ మాట్లాడుతూ 2023 అసెంబ్లీ సాధారణ ఎన్నికల మేనిఫెస్టో లో తెలంగాణ రైతాంగానికి నిర్ణీత గడువులోపు రెండు లక్షల లోపు రుణాలు మాఫీ చేస్తానని, పదిహేను వేల రూపాయల రైతు భరోసా అందిస్తానని, రైతు కూలీలకు నెలవారీగా ప్రభుత్వం ద్వారా డబ్బులు చెల్లిస్తానని, అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తానని, ఎస్సారెస్పీ ద్వారా పంటలకు నిర్ణీత సమయంలో సరిపడా సాగునీరు అందిస్తానని,ఇలా అనేక రకాల అబద్ధపు హామీలతో తెలంగాణ రైతాంగాన్ని మరియు ఓటర్లను మోసం చేసిన రేవంత్ రెడ్డి అధికారం సాధించుకున్న తర్వాత వాటిని తూచా తప్పకుండా అమలు చేయాల్సిన బాధ్యత వదిలేసి ఇష్టం వచ్చిన రీతిలో వ్యవహరిస్తూ హామీలన్నీ తుంగలో తొక్కి తెలంగాణ రైతాంగాన్ని నడ్డివిరిచే కార్యక్రమం చేస్తుందని దుయ్యబట్టారు. తదనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన చట్టబద్ధమైన రాజ్యాంగం మీద ప్రమాణం చేసి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి తన మేనిఫెస్టో ద్వారా హామీలు అమలు చేస్తానని ఓట్లను కొల్లగొట్టి తిరిగి మాట మార్చిన రేవంత్ రెడ్డి కళ్ళు తెరవాలని భారత రాజ్యాంగ నిర్మాత గౌరవ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కి వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కూసుకుంట్ల రమాదేవి- రాంగోపాల్ రెడ్డి, లోక రవీందర్ రెడ్డి, లాల్ మొహమ్మద్, పొలగాని సతీష్, చొప్పరి శేఖర్, కన్నం రమేష్, పూరెల్ల గంగయ్య, లక్కాకుల శ్రీనివాస్, నారగోని శంకరయ్య, ర్యాకం భాస్కర్, కత్తర్ల శ్రీనివాస్, గొడిసెల రవి, తొగరి శ్రీనివాస్, రాజేశ్వరరావు, సంకెండ్ల లక్ష్మణ్, మెండ మల్లేశం, మల్లారపు అంజి, మేర శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్, గుండు చంద్రమౌళి, నేరెళ్ల శ్రీనివాస్, ఇలియాస్ అంకూస్, బాణాల కొంరయ్య, ఎండి తాజోద్దీన్, గుండు సాగర్ గౌడ్, అబ్బుమియా, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు మండలంలో కూటమి ఆధ్వర్యంలో పల్లె పండగ వార్షికోత్సవ కార్యక్రమం

**జనం రిపోర్టర్ విలేరుపాడు** ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలంలో మేడే పల్లి,రామవరం పంచాయితీలో పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాడు స్థానిక అధికారులు కూటమి నాయకుల ఆధ్వర్యంలో సీసీ రొడ్లకు శంకుస్థాపనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పల్లె పండగ వార్షికోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటున్నారని ఆయన అన్నారు.పలు సిసి రోడ్లు డ్రైనేజీ కు భూమి పూజ కార్యక్రమం చేయడం జరిగింది అని అన్నారు. పోలవరం నియోజకవర్గం లో గ్రామీణ ఉపాధి హామీ నిధులతో దాదాపు 20 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి పోలవరం నియోజకవర్గం లో ఉన్నటువంటి ఏడు మండలాల్లో ఎమ్మెల్యే చీర్రి బాలరాజు ఆదేశాలతో గ్రామాలన్నీ కూడా అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతున్నాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు గణేషుల ఆదినారాయణ,అమరవరపు అశోక్,ములకలపల్లి నరసింహారావు,పిట్ట ప్రసాద్, చంద్ర రావు,ఎంపిడిఓ శ్రీహరి,%ఓజూ్ఎ% గుజ్జ రామలక్ష్మి,కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొన్నరు.



# జోరందుకుంటున్న బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



**అమరచింత నర్వ వనపర్తి జిల్లా అక్టోబర్ 20 జనం రిపోర్టర్** నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లో రోజు రోజు కు బీజేపీ సభ్యత్వాలు జోరందుకున్నాయని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు %ఢ% నారాయణపేట జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి అన్నారు .జిల్లా లో విస్తృతంగా పర్యటించి గ్రామ గ్రామాన సందర్శించి ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమాలలో భాగంగా ఈరోజు మరికల్ మండలం చిత్తనూర్ గ్రామంలో పర్యటించి ఇంటింటికి వెళ్లి బీజేపీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గుర్తు చేస్తూ రాబోయే రోజులల్లో బీజేపీ కి మద్దతివ్వాలని కోరుతూ 150 మందికి పైగా బీజేపీ సభ్యత్వం చేయించారు.బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా సభ్యత్వ నమోదు కన్వీనర్ శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి పిలుపు మేరకు బీజేపీ శ్రేణులు సైతం ప్రతి గ్రామం లో ప్రతి ఇంటిలో ప్రతి ఒక్కరినీ బీజేపీ కుటుంబం లో భాగస్వామ్యం అయ్యేలా ప్రయత్నిస్తున్నారు. అని,ప్రతి బీజేపీ కార్యకర్త పార్టీ ఆదేశాల మేరకు తమ తమ బూత్ లలో సభ్యత్వాలు జోరుగా చేస్తూ పార్టీ బలోపేతానికి బీజేపీ సైన్యం కృషి చేస్తుంది అన్నారు. ఇందులో భాగంగా శ్రీ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి సభ్యత్వ నమోదుకు కృషి చేస్తున్న బీజేపీ నాయకులకు కార్యకర్తలకు మరియు సభ్యత్వ నమోదుకు సహకరిస్తున్న ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దేవేందర్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ భాస్కర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, నరేష్ బన్నీ,ప్రభాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఆంజనేయులు, విజయ్ రామ్ తది తరులు పాల్గొన్నారు.

# రైతాంగాన్ని దగా చేసిన రేవంత్ సర్కార్...!!

- నవాబ్ పేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ రైతు భరోసా పై ధర్నా ...!!
- మండల గౌరవ అధ్యక్షులు పట్లోళ్ల భరత్ రెడ్డి,
- నవాబుపేట్ మండలం బి ఆర్ఎస్ పార్టీఅధ్యక్షులు అంతన్నోళ్ళ దయాకర్ రెడ్డి...!!





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)** ఎన్నికల్లో తెలంగాణ రైతంగానికి వంద శాతం రూ.2లక్షల రుణమాఫీ చేస్తానని హామి ఇచ్చిన రేవంత్‌రెడ్డి సర్కార్ 40శాతం మంది మాత్రమే రుణమాఫీ చేసి రైతంగాన్ని దగా, మోసం చే సిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నేరవేర్చేదాకా వదిలేదిలేదని బీఆర్ఎస్ మండల గౌరవ అధ్యక్షులు పెట్లోళ్ల భరత్ రెడ్డి, నవాబు పెట్ మండలం బిఆర్ఎస్ దయాకర్ రెడ్డి అన్నారు.ఆదివారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కేంద్రంలో ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రూ.2లక్షల రుణమాఫీ,రైతుబంధు నిధులు వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ రైతు ధర్నా కార్యక్రమాన్ని ప్రధాన చౌరస్తా వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా మండల గౌరవ అధ్యక్షులు పెట్లోళ్ల భరత్ రెడ్డి,మండలాధ్యక్షులు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అం దరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు 40శాతం మాత్రమే రుణమాఫీ చేసి రైతులను మెసం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఒక మాట, ఎన్నికలు అయ్యాక మరో మాటతో ఓడ దాటే వరకు ఓడ మల్లన్న, ఓడ దాటినా తర్వాత బోడ మల్లన్న అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.కేసీఆర్ పాలనలో రైతుల ముఖాల్లో అనందం నిండితే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంలో రైతులకు కన్నీరు మిగిలిందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారెంటీలు హామీ ఇచ్చి ఏ ఒక్కటీ సరిగా నెరవేర్చకుండా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందికి గురిచేస్తుందని, రైతే రాజు అనీ ఇప్పుడు నిదానాన్ని మరిచి కాంగ్రెస్ పార్టీ ఆ రైతుకు ఇవ్వవలసిన వర్షాకాల రైతు భరోసా 15 వేల రూపాయలు ఎగ్గొట్టి రైతులను మోసం చేశారు అన్నారు,పెన్షన్ లో నెలకు 4వేల రూపాయిలు ,వికలాంగులకు 6వేల రూపాయిలు, కల్యాణ లక్ష్మి,లక్ష రూపాయల తులం బంగారం,నిరుద్యోగ భృతి, రైతులు పండించిన పంటలకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తానని చెప్పి ఇవ్వలేదని అన్నారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్స్ గణపురం శాంతకుమార్,వడ్ల పురుషోత్తం చారి, నవాబుపేట్.మండలప్రధాన కార్యదర్శి పోలీస్ మహేశ్వర్ రెడ్డి,కార్యదర్శులు మహేష్, విష్ణు కుమార్,అమరేందర్ రెడ్డి, ప్రచార కార్యదర్శి నరేందర్ రెడ్డి,ఎస్సి సెల్ అధ్యక్షులు కావాలి రమేష్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్,యువజన విభాగ అధ్యక్షులు సంతోష్ రెడ్డి,మైనార్టీ విభాగం అధ్యక్షులు మొహమ్మద్ బషీర్, సోషల్ మీడియా అధ్యక్షులు తలారి శేఖర్,ప్రధాన కార్యదర్శి కుమార్, కన్వీనర్ వినోద్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులు అనిల్ కుమార్,ప్రధాన కార్యదర్శి ఇబ్రహీం,రైతులు మాణిక్యరెడ్డి, ప్రకాష్, మల్లేశం,మాణిక్య రెడ్డి,లోకేష్, వెంకటేష్ రఘు, కర్ణాకర్,తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పండగ ప్రగతికి అండగా కూటమి ప్రభుత్వం మండల అధ్యక్షుడు మునిశెట్టి నాగు



**జనం రిపోర్టర్ కుక్కునూరు** ఏలూరు జిల్లా కుకునూరు మండలం కూటమి నాయకుల ఆధ్వర్యంలో పల్లె పండగ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. పల్లె పండగ కార్యక్రమం చివరి రోజు కావడంతో గ్రామాలన్నీ కూడా అభివృద్ధికి శ్రీకారం చుట్టాయి పలు సిసి రోడ్లకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు మునిశెట్టి నాగు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆదేశాలతో గ్రామాలన్నీ కూడా పండగ వాతావరణం కనబరిచింది అని అన్నారు. నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయల తొ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో కూటమి ప్రభుత్వం ఏదైతే ఉందో తూచా తప్పకుండా ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేరుస్తామని ఆయన అన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు మంచినీటి సమస్య రోడ్లు అన్నీ కూడా అభివృద్ధి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు

# అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పలు కార్యక్రమాలు:ఏఎస్పీ పంకజ్ కుమార్ మీనా




ఎటపాక అక్టోబర్ 21జనం రిపోర్టర్: అక్టోబర్ 21పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో అమరులైన వారిని స్మరించుకుంటూ వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ,చింతూరు సబ్ డివిజన్లో వివిధ కార్యక్రమాలు జరుగుతాయని చింతూరు ఏఎస్పి పంకజ్ కుమార్ మీనా తెలిపారు.దీనిలో భాగంగా స్కూల్స్,కాలేజీలలో వ్యాసరచన పోటీలు,డిబేట్ పోటీలు గ్రామాల్లో మెడికల్ క్యాంపు అండ్ బ్లడ్ డొనేషన్ క్యాంపులు నిర్వహిస్తారు. స్కూల్స్,కాలేజెస్ పరిధిలో అమరవీరుల త్యాగాలను గురించి సెమినార్స్ ,లెక్చర్స్ ఇస్తారు.వివిధ క్రీడల్లో పోటీ నిర్వహించి విజేతలకు బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.ఈ కార్యక్రమాల్లో ప్రజలందరూ పాల్గొని వారి సహకారాన్ని అందించాలని ఏఎస్పీ కోరారు.

# పూర్వ స్నేహితుల అపూర్వ సమ్మేళనం



**జనం న్యూస్, నార్పల:** మండల కేంద్రంలోని ప్రభుత్వ వసతి గృహం పూర్వ స్నేహితులు ఎర్రి స్వామి ఆశ్రమం లోని కళ్యాణ మండపంలో ఆదివారం రోజు సమావేశమయ్యారు. గత స్మృతులే జ్ఞాపకాలుగా అపూర్వ సమ్మేళనం సాగింది. ఈ సమావేశంలో ఎన్నో సంవత్సరాల తర్వాత కలిసిన ఆ పూర్వ స్నేహితులు గత స్మృతులను, జ్ఞాపకాలను, ఆత్మీయతలను నెమరు వేసుకున్నారు. సంవత్సరాలు గడిచిపోయిన కూడా తమ ఆత్మీయత చెదరిపోలేదని, ఎప్పటికీ గత ఆత్మీయతను మరచి పోలేమని వారు తెలిపారు. ప్రభుత్వ వసతి గృహమే అమ్మ ఒడిగా సాగిందని, అప్పటి సంతోషాలను, కష్టాలను ఎప్పటికీ మరచిపోలేమని వారు తెలిపారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, ఆట పాటలతో హుషారుగా గడిపారు.

# చోరీ కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

మొగల్తూరు,అక్టోబరు 20: జనం రిపోర్టర్: మండలంలోని రామన్నపాలెం పంచాయతీలో ఒక గృహంలో జరిగిన చోరీ కేసులో నిందితులను అరెస్ట్ చేసినట్టు సిఐ జి.దుర్గా ప్రసాద్ తెలిపారు. ఆదివారం సాయంత్రం మొగల్తూరు స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడుతూ రామన్నపాలెం గ్రామంలో అంగన్వాడీ వర్కర్గా పని చేస్తున్న కడలి వెంకట లక్ష్మి నివాసంలో గత నెల 14వ తేదిన రూ. 1లక్షా 50వేలు విలువ గల వెండి, బం గారు ఆభరణాలు అపహరించుకుపోయారన్నారు. ఈ కేసులో తాము ఆదివారం రామన్నపాలెం ఓఎన్జసి రోడ్డులో అనుమానస్పదంగా తిరుగుతున్న ఇద్దరు అనుమానితులను గుర్తించి విచారణ చేశామ న్నారు. రాజమహేంద్రవరానికి చెందిన మట్టపర్తి రాజ్ కుమార్. పసలదీవికి చెందిన అల్లం రాములను గుర్తించి అరెస్ట్ విచారించగా నేరం అంగీకరించారన్నారు. ఈకేసులో మరో నిందితుడు ఉన్నాడని అతని కోసం గాలిస్తున్నట్టు సిఐ వివరించారు. అల్లం రాము ద్వారా నేరాలకు పాల్పడిన వారికి ఆశ్రయం ఇస్తూ వారు చేసిన దొంగతనాల్లో కొంత భాగం అందిస్తున్నట్టు విచారణలో తేలిందన్నారు. అయితే దొంగిలించిన సొమ్ము, ఆభరణాలు సోమవారం ఉదయానికి రికవరి చేస్తామన్నారు. నిందితులను రిమాండ్కు పంపు తున్నట్టు సీఐ తెలిపారు. ఈసమావేశంలో ఎస్ఐ జి.వాసు, ఏఎస్ఐ రాజేంద్ర తదితరులున్నారు.



# ఏఐపిఎస్ఓ వికారాబాద్ జిల్లా కార్యదర్శులుగా సామసంజీవరెడ్డి,గుండాల శ్రీనివాస్ రెడ్డి...!!

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)** అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం వికారాబాద్ జిల్లా కార్యదర్శిలుగా సామ సంజీవరెడ్డి ,గుండాల శ్రీనివాస్ రెడ్డిలు నియామకం కావడం జరిగింది.ఈ సందర్బంగా వారిని నవాబ్ పేట్ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, బీబ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి,ఉప అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పెద్దలకు ధన్యవాదములు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో , రాష్ట్ర యువజన కార్యదర్శి గణపురం ప్రసాద్ కుమార్,జూలకంటి శ్రీధర్, ఎం.రామకృష్ణ,బస్వ రెడ్డి,మల్లేశం ,నర్సింలు ,జనార్దన్ రెడ్డి,గోపాల్ రెడ్డి,మాణిక్ రెడ్డి, యండి అమీర్ ఖాన్, మిరాజ్, రషీద్, తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ లో ఈ నెల 26న జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయండి

- ఆరేపల్లి పవన్ మాదిగ పిలుపు



**హసన్ పర్తి మండలం అక్టోబర్ 20 జనం రిపోర్టర్** ఈనెల 26న జరుగు ఎమ్మార్పీఎస్ సభను విజయవంతం చేయాలని ఎం ఎస్ పి.నాయకులు ఆరేపల్లి పవన్ మాదిగ పిలుపునిచ్చారు.ఈరోజు హసన్ పర్తి సంస్కృతి విహార్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశం రాజరాపు బిక్షపతి మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది అనంతరం ఆరేపల్లి పవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఎంఎస్పి ఆధ్వర్యంలో జరగబోయే సభకు మాదిగలు మాదిగ ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయం వంతం చేయాలనీ కోరారు.వర్గీకరణకు అమలు చేయడానికి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీని ఈరోజు కాలయాపన చేస్తున్నాడని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల్లో మాదిగ,మాదిగ ఉపకులాలకు జరగకుండా ఏబిసిడి వర్గీకరణ అమలు చేసే వరకు ఉద్యోగ నియామకం చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు అంబాల రమేష్, రామంచ చిన్ని, రామంచ విజేందర్, రామంచ కిషన్, రామంచ రాజు, రామంచ గణేష్ తదితరులు పాల్గొన్నారు

# ఒంటికి..రెంటికీ..ఇంటికే...!!

- ప్రభుత్వాలు మారుతున్నా..మా సమస్యలు పట్టవా....??
- పాత భవనం కూల్చి.. కొత్తది కట్టారు..మరుగుదొడ్లు మరిచారు...!!
- నవాబ్ పేట్ మండలం గొల్లగూడ పాఠశాల ఈ పరిస్థితి.
- అమ్మఆదర్శ కార్యక్రమంలో నైనా మరుగుదొడ్ల,మూత్రశాలలు నిర్మించాలి...!!
- అధికారులను..ప్రజాప్రతిథులను కోరుతున్న విద్యార్థులు.. తల్లిదండ్రులు....!!




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి: నవాబుపేట్ అక్టోబర్ 20( జనం రిపోర్టర్)** నవాబుపేట మండల పరిధిలోని గొల్లగూడ గ్రామంలో ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యతమైన విద్యను అందిస్తానంటూ విద్యా సంవత్సరం ప్రారంభంలో విస్తృత ప్రచారం చేసే అధికారులు.. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనలో మాత్రం దారుణంగా విఫలమవుతున్నారు.వికారాబాద్ జిల్లా నవాబుపేట మండలం గొల్లగూడ గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో మూత్రశాలల,మరుగుదొడ్ల సమస్య తీవ్రత కారణంగా అనేకమంది విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్నారు.ముఖ్యంగా ఈ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఇంటి దారి పడుతున్నారు. జాడలేని మరుగుదొడ్లు..మూత్రశాలలు...!! గొల్లగూడ ప్రాథమిక పాఠశాలలో నూతన భవనం నిర్మించి అన్ని వసతులు కల్పించిన మరుగుదొడ్లు నిర్మించడం మాత్రం మరిచిపోయారు.పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులు ఉపాధ్యాయులు బహిర్భూమికి వెళ్లాలంటే బయటకు వెళ్లక తప్పడం లేదు.ఇందుకు పాఠశాలలో మరుగుదొడ్లు,మూత్రశాలలు లేకపోవడమే కారణంగా చెప్పవచ్చు.కాగా ఉపాధ్యాయులు,విద్యార్థులు (బాలురు) బయటకు మూత్రం చేసి వస్తున్నప్పటికీ బాలికలు,టీచర్లకు చెప్పుకోలేనంత ఇబ్బందులు తప్పడం లేదు.విద్యార్థులు ఎక్కడికి వెళ్లాలో అర్థం కాక ఒంటికి,రెంటికి ఇంటికే వెళ్తున్న దుస్థితి. దింతో పాఠశాలలో తీవ్ర ఇబ్బందులకు గురికావాల్సిన పరిస్థితి నెలకొంది.నూతనంగా భవనం నిర్మించే సమయంలో అధికారులు,ప్రజాప్రతినిధులు నిమ్మికునీరత్తినట్లు వ్యవహరించడం మూలంగా గొల్లగూడ స్కూల్?లో మూత్రశాల సమస్య ఏర్పడిందని విమర్శలు చేశారు.ఇప్పటికే పాఠశాలలో మరుగుదొడ్ల,మూత్రశాలల సమస్య పై స్థాయి అధికారుల దృష్టికి వెళ్లిందని అధికారులు సమస్య ఉందని తెలిసిన కూడా పరిష్కార దిశగా అడుగులు వేయడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు చెప్పుకొచ్చారు.ఇకనైనా ప్రజా ప్రతినిధులు చొరవచూపి అధికారులతో కలిసి వెంటనే మూత్రశాలలు,మరుగుదొడ్లు మంజూరు చేసి నిర్మించాలని కోరుతున్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్నదాతలపై చిన్నచూపా?

- వెంటనే రైతు ఖాతాలో రైతు భరోసా జమ చేయాలి
- సుంకె రవిశంకర్,మాజీ శాసన సభ్యులు



**కరీంనగర్,జనం రిపోర్టర్,అక్టోబర్ 19** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో లేనిపోని హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడి పదినెలలు గడుస్తున్న ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయడం లేదని చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ అన్నారు.రైతు భరోసా ఎగవేతపై భారాస రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిరసన కార్యక్రమంలో ఆయన గంగాధర అంబేద్కర్ చౌరస్తా లో రైతులు భారాస నాయకులు,కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఎన్నికల్లో రైతులకు లేనిపోని హామీలు ఇచ్చి రైతు ఐఇచ్చి రైతు భరోసా రుణమాఫీ చేస్తామని చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందన్నారు.జిల్లాలో రుణమాఫీ పేరుతో షరతులు విధించి కొంతమంది రైతులకి రుణమాఫీ చేసిందని అంతా వేలమంది రుణమాఫీ కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారని ఆదేవిధంగా కాకాలం లో రైతు భరోసా కింద పదిహేను వేల రూపాయలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటినరకు రైతు భరోసా ఏ ఒక్క రైతు కూడా ఇవ్వలేదని అన్నారు.రైతు భరోసాను ఎత్తివేసేందుకు, వ్యవసాయ శాఖ మంత్రి కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నాడని రైతు భరోసాకు సబ్ కమిటీ గైడెన్స్ అంటూ పెట్టుబడి సహాయాన్ని ఇవ్వకుండా రైతులను మోసం చేస్తుందని రైతులు చూస్తూ ఊరుకోరని కాంగ్రెస్ పాలనను రైతులు,ప్రజలు గమనిస్తూ రాబోయే కాలంలో వారికి గట్టిగా బుద్ధి చెప్తారని ఆయన అన్నారు.రైతు భరోసా ఎట్టి పరిస్థితిలో ఇవ్వాల్సిందేననీ ఈ సీజన్లో రైతుభరోసా ఇచ్చేదాకా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలి పెట్టేది లేదని,ప్రభుత్వం నుండి రైతు భరోసా ఇప్పిస్తామని రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని ఆయన అన్నారు. వెంటనే ఆంక్షలు లేకుండా భరోసా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు.

# వివిధగ్రామ పంచాయతీ.... సర్పంచ్ గిరి పై నజర్...!!

- గ్రామాలపై దృష్టి సారించినపోటీదారులు..!!
- ప్రజల దృష్టిలో పడేందుకు సేవా కార్యక్రమాలు...!!
- విరివిగా విరాళాలు అందజేత...!!
- ఊళ్లో మంచి పేరు ఉన్న అడ్డువస్తున్న ఆర్థిక బలాలు..!!
- డబ్బు కోసం పడరాని పాట్లు...!!
- సర్పంచ్ పదవి కోసం భూములు అమ్ముతున్న పరిస్థితి...!!



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)** అన్నా నమస్తే.. బాగున్నావా.. ఏం చేస్తున్నావ్.. ఇప్పుడు మన పంచాయతీలో ఎన్నికలు వస్తున్నాయి కదా.. రిజర్వేషన్ ప్రకారం మనకు అవకాశం వస్తే పోటీ చేస్తా..పోటీలో నేను ఉంటే నన్ను భారీ మెజారిటీతో గెలిపించాలన్నా.. అంటూ గ్రామాల్లో పోటీ చేసే అభ్యర్థులు సమీప బంధువులు,స్నేహితులు,ప్రజలతో ఫోన్ ల ద్వారా,ముఖాముఖీగా జిల్లాలో చర్చ జోరుగా సాగుతోంది.రాష్ట్ర ఎన్నికల సంఘం సర్పంచ్ ఎన్నికల కోసం ఓటరు జాబితాను విడుదల చేయడగా.. పంచాయతీ పదవులపై నజర్ వేసిన నాయకులు బరిలో నిలిచేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పంచాయతీ ఎన్నికల వేడి పల్లెలకు తాకింది. గ్రామానికి ఆయా పార్టీల ముఖ్య నేతలు వచ్చినప్పుడు అంతా తానై నడిపిస్తున్నట్లు గ్రామాల్లో ఇప్పటి నుంచి వ్యవహరిస్తున్నారు. ఆయా పార్టీల అనుచరులతో కలిసి పెద్ద పెద్ద లీడర్ల దృష్టిలో పడేందుకు శతవిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. పండగలు వచ్చే తరుణంలో పదవుల కోసం పాకులాడే నాయకులు యువతను తమ వైపునకు తిప్పుకునేందుకు జోరుగా విశ్వ ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇటీవల గ్రామాల్లో వినాయక చవితి సందర్భంగా పోటీలలో పాల్గొనే నేతలు గణేశ్ విగ్రహాలను కొనివ్వడం, ప్రతిష్టించడంతో పాటుగా అన్నదాన కార్యక్రమాలు వంటివి ఏర్పాటు చేశారు. గ్రామాల్లో ఎ చిన్న సమస్య తలెత్తిన అక్కడ చేరుకుని సమస్యను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథక ఫలాలు అందేలా చూడటం, ప్రభుత్వ ఆఫీసుల్లో ఏవైన పనులు ఉంటే అధికారులతో మాట్లాడి పనులు చేయించడం వంటివి ఇప్పటి నుంచి చేస్తున్నారు.

**సోషల్ మీడియాలో మెసేజ్ ల పర్వం...!!**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, వార్డు మెంబర్, జెడ్పీటీసీ, ఎంపీపీల స్థాయి వరకు పోటీలలో పాల్గొనే నాయకులు ఎక్కువగా సోషల్ మీడియాలను నమ్ముతున్నారు. ముఖ్య పార్టీల నాయకులు గ్రామపంచాయతీకి మూడు నాలుగు గ్రూపులను క్రియేట్ చేస్తు ఇప్పటి నుంచి హల్చల్ చేస్తు సోషల్ మీడియాను ఆయుధంగా వాడుకుంటున్నారు. పంచాయతీల పరిధిలో సమస్యలపై ఎది కావాలో దానిపై చర్చ జరిగేలా జనాలను ఆకర్షించే విధంగా పోటీలలో పాల్గొనే అనుచరులు, యూత్ తో పోస్ట్ చేపిస్తున్నారు. దీనిపై ఎన్ని కామెంట్స్, లైక్ లు వస్తున్నాయోనని లెక్కిస్తున్నారు.

**పోటీలకు అవకాశవాదులు...!!**

వికారాబాద్ జిల్లాలో 20 మండలాల్లో 585 గ్రామపంచాయతీ ఉన్నాయి.జిల్లాలో మొత్తం ఓటర్లు 9,84,068 మంది ఉండగా ..పురుషులు-4,86,109 మంది, మహిళలు-4,97,920 మంది, ఇతరులు 39 మంది ఓటర్లు ఉన్నారు. ప్రతి పంచాయతీలలో బహుముఖంగా పోటీలు చేసే అవకాశాలున్నాయి. ముఖ్య నేతల పర్యటనలో ముందుంటున్నారు. ఎన్నికలు సమీపించే కొద్ది పైరవీలు మొదలైయ్యాయి. మొత్తానికి పంచాయతీ ఎన్నికలకు పోటీలలో ఏవరికి అవకాశాలు కల్పించాలో ముఖ్యనేతలకు తీవ్ర తలనోప్పే..కాగా రిజర్వేషన్ ఎవరికి అనుకూలంగా వస్తుందో.. ఎవరికి అదృష్టం వరిస్తుందో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వరకు వేచి చూడాల్సిందే.

# ఘనంగా మాజీ ఎమ్మెల్యే జానకిరామ్ జన్మదిన వేడుకలు.



మొగల్తూరు,అక్టోబరు20: జనం రిపోర్టర్: నరసాపురం మాజీ ఎమ్మెల్యే, జనసేన నాయకులు కొత్తపల్లి జానకిరామ్ జన్మదిన వేడుకలు జన సేన, టీడీపీ పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మొగల్తూరు జాతీయ రహదారి ఎస్ఆర్ బంక్ వద్ద జరిగిన కార్యక్రమంలో ఇరు పార్టీల నాయకులు, అభిమానులు భారీ కేక్ కట్ చేసి, స్వీట్లు, డ్రింక్స్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జానకిరామ్ మరిన్ని పదవులు అదిరోహించాలని, ఆయురారోగ్యాలు కల్పించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గుబ్బల నాగరాజు, వైస్ ఎంపీపీ కైల్లా సుబ్బారావు, మేళం బన్ను, మైలా బత్తుల రాంబాబు, ఉప సర్పంచ్, బోణం నర్సింహరావు. మామిడిశెట్టి సత్యనారాయణ, దూసనపూడి దొరబాబు, బర్రి ఏడుకొండలు, దొంగ స్వామి, లక్కు బాలాజీ, కర్రి వీరాస్వామి, దేశంశెట్టి శ్రీను, లక్కు బాబి, బర్రి రామస్వామి, గుడాల చింతన్న, వర్ధనపు సుధాకర్, దూసనపూడి సత్యనారాయణ, కోటి, కొప్పర్తి శ్రీను, పులపర్తి నానాజీ,వాటాల కృష్ణమూర్తి, దుర్గరాజు, కొప్పాడి నాగరాజు, చిక్కాల శ్రీనివాస్, బళ్ళ శ్రీనివాస్ , బి.మార్రాజు, కొత్తపల్లి నాగరాజు, కత్తుల సత్తిబాబు, పులపర్తి శీను, వెలిగట్ల శ్రీను, అడ్డగల్ల.నాని తదితరులు పాల్గొ న్నారు.

# అక్టోబర్ 21 నుండి పోలీస్ అమరవీరుల సంస్మరణ ( పోలీస్ ఫ్లాగ్ డే ) దినోత్సవాలు

**- జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్**






**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)**పోలీస్ అమరవీరుల ప్రాణ త్యాగాల స్మరణలో భాగంగా అక్టోబర్ 21న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (పోలీస్ ఫ్లాగ్ డే ) సందర్భంగా సంస్మరణ కార్యక్రమాలను అక్టోబర్ 21వ తేది నుండి అక్టోబర్ 31వ తేది వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని, ఈ కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో ప్రజలు, విద్యార్థులు పాల్గొని విజయ వంతం చెయ్యాలని జిల్లా ఎస్.పి కే. నారాయణ రెడ్డి తెలియజేశారు.

పోలీస్ సంస్మరణ కార్యక్రమాలలో బాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో విద్యార్థులకు, పోలీస్ అధికారులకు వ్యాసరచన పోటీలు, ఓపెన్ హౌస్ కార్యక్రమాలు, రక్తదాన కార్యక్రమాలు మొదలగు వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# విజ్ఞాన్స్ వర్సిటీలో ఘనంగా ప్రో- బోనో క్లబ్ ప్రారంభం.





**పొన్నూరు అక్టోబర్ 20. జనవరి:** ప్రో%-%బోనో క్లబ్ పథకం ద్వారా న్యాయ సేవలను అందించడంలో ఉన్న అంతరాలను తగ్గించి, ప్రజలకు చట్టపరమైన సహాయం అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం మరియు న్యాయవర్గాలు కలిసి పనిచేయాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ రవి నాథ్ తిల్హరి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా డిపార్ట్మెంట్, మినిస్ట్రీ ఆఫ్ లా అండ్ జస్టిస్‌ల సంయుక్త ఆధ్వర్యలో న్యాయ బంధు పథకం కింద “ ప్రో%-%బోనో క్లబ్”ను విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ రవి నాథ్ తిల్హరి మాట్లాడుతూ ఈ క్లబ్ ప్రారంభం ద్వారా న్యాయ విద్యనభ్యసించే విద్యార్థులు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా పేదలకు చట్టపరమైన సహాయం ఉచితంగా అందించడమే లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. న్యాయవాదులు తమ సామర్థ్యాన్ని, సేవలను స్వచ్ఛందంగా అందించడం ద్వారా సామాజిక న్యాయం అందరికీ సమానంగా చేర్చే ప్రయత్నం చేయాలన్నారు. ప్రధానంగా నిరుపేద, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు వంటి సమాజంలోని బలహీన వర్గాలకు ఈ పథకం చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. న్యాయ సేవలు అందుబాటులోకి రావడం ద్వారా వారి హక్కులు, సమస్యలను పరిష్కరించుకోవడంలో ఇది ఒక గొప్ప అవకాశంగా నిలుస్తుందన్నారు. ప్రో%-%బోనో క్లబ్ అనేది స్వచ్ఛందంగా సేవలందించే న్యాయవాదులను సమీకరించే వేదికని, ఇక్కడ వారు సివిల్, క్రిమినల్ కేసుల్లో కూడా సహాయం అందిస్తారన్నారు. న్యాయ సేవలు అందరికీ అందడం చాలా అవసరమని, ఈ క్లబ్ ద్వారా న్యాయ సేవలు ప్రజల వరకు చేరతాయన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులు నేరుగా న్యాయవాదులను సంప్రదించడం లేదా ప్రభుత్వ న్యాయ వేదికల ద్వారా కూడా కనెక్ట్ అవ్వవచ్చునన్నారు. న్యాయవాదులు కూడా స్వచ్ఛందంగా తమ సమయాన్ని వెచ్చించి, సామాజిక న్యాయంలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ప్రో%-%బోనో క్లబ్ ప్రారంభం ద్వారా న్యాయ వ్యవస్థ మరింత సమగ్రతను సంతరించుకోవడంతో పాటు సామాన్యులకు న్యాయ సహాయం మరింత సులభతరం అవుతుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ కొన్ని దేశాలలో ఇప్పటికే ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్ జడ్జిల సహాయంతో వేల కేసులను పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థులందరూ న్యాయ విద్యతో పాటు ఆర్టిఫిసియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి రంగాలలో కూడా పట్టు సాధించాలన్నారు. అప్పుడే భవిష్యత్‌లో ఉన్నత స్థానాలను అధిరోహించగలరని విద్యార్థులకు తెలియజేసారు. అమరావతిలోని ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ మెంబర్ సెక్రెటరీ ఎం.బబిత మాట్లాడుతూ న్యాయం కావాల్సిన వారు 15100 నంబర్‌కు ఫోన్ చేయవచ్చని, ప్రతి గురు, శనివారాల్లో జిల్లా న్యాయసేవా అథారిటీ ప్యానెల్ అడ్వకేట్ శ్రీరామ్ విజ్ఞాన్ యూనివర్సిటీకి వస్తున్నారని తెలిపారు. క్యాంపస్ మరియు న్యాయ సహాయం అవసరమైన వ్యక్తులు విజ్ఞాన్ క్యాంపస్‌ని కూడా సందర్శించవచ్చునని పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అమరావతిలోని ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్ మెంబర్ సెక్రెటరీ ఎం.బబిత, గుంటూరులోని 4వ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి ఆర్.శరత్ బాబు, అమరావతిలోని ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ డెప్యూటీ సెక్రెటరీ ( సీనియర్ సివిల్ జడ్జి) డాక్టర్ హెచ్.అమర రంగేశ్వర రావు, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ పీ.లీలావతి, విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, ఆయా విభాగాల డీన్లు, డైరక్టర్లు, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల కోసం హిజ్రాలు ప్రత్యేక పూజలు

**జనం న్యూస్, నార్వల:** మండలంలోని రైతాంగం మంచి వర్షాల రాకతో పంటలు సమృద్ధిగా పండి సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల కేంద్రంలోని హిజ్రాలు రెండో రోజు కూడా ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఆదివారం నిర్వహించారు. వేప ఆకులు ప్రత్యేకంగా అలంకరించుకొని గ్రామంలో నెలకొన్న గ్రామదేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలను నిర్వహించారు. మండలానికి అరిష్టం తొలగిపోవాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు పండి రైతులు సుభిక్షంగా ఉండాలని గ్రామ దేవతలకు ప్రార్థించారు. గ్రామ పెద్దల సహకారంతో గత రెండు రోజులుగా మండల కేంద్రంలో హిజ్రాలు గ్రామదేవతల ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. హిజ్రాలు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గ్రామస్తులు విశేషంగా పాల్గొంటున్నారు.





# గాయపడిన గీతా కార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలి

**చొప్పదండి,జనం రిపోర్టర్,అక్టోబర్ 19** చొప్పదండి మండలం వెదురుగట్ట గ్రామానికి చెందిన మడ్డి లక్ష్మయ్య(58) అనే గీత కార్మికుడు శనివారం సాయంత్రం ఈతచెట్టు గీసేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు జారీ గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో లక్ష్మయ్యకు నడుము సమస్య తో పాటు పలు గాయాలయ్యాయి. గాయపడిన ఇతన్ని కుటుంబ సభ్యులు కరీంనగర్ హాస్పిటల్ తరలించి చికిత్స అందిస్తున్నారు.గాయపడిన లక్ష్మయ్యను ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని సంఘం అధ్యక్షులు పరుశురాం గౌడ్ కోరుతున్నారు.



# రైతున్నల పెట్టుబడి సాయన్ని ఎగ్గొడితే ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్తాం..!!







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)** రైతులకు ఇవ్వాల్సిన వర్షాకాల రైతుభరోసా ఎగగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకి నిరసనగా బి ఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ఆదేశాల మేరకు ఈరోజు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో వికారాబాద్ నియోజకవర్గ కేంద్రం లో మరియు మండల కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టటం జరిగింది. ఈ నిరసన లో భాగంగా వర్షాకాలానికి రైతు భరోసా పోయినట్లేఅని స్వయంగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల చేసిన ప్రకటనపై వారు మండిపడ్డారు. ఎకరానికి 15 వేల రైతు భరోసా ఇస్తామని చెప్పి రైతులను ఈ ప్రభుత్వం మోసం చేసిందని ప్లకార్డులు బ్యానర్లు ప్రదర్శిస్తూ, నినాదలు చేస్తూ నిరసన తెలిపారు. కేసీఆర్ పదివేలు ముష్టి వేస్తున్నాడు...మేము అధికారం లోకి రాగానే 15,000/- రూపాయలువేస్తామని ఆనాడు రేవంత్ రెడ్డి అన్న మాటలు ఏమయ్యాయి అని ప్రశ్నించారు.సబ్ కమిటీ గైడ్ లైన్స్ అంటూ ఈ ప్రభుత్వం కావాలని కాలం వెళ్ళదీస్తుందని, పెట్టుబడి సాయాన్ని ఎగ్గొడతామంటే రైతులు ఈ ప్రభుత్వాన్ని క్షమించబోరని తెలిపారు. బి ఆర్ఎస్ పార్టీ ఎల్లపుడు రైతులు పక్షాన ఉండి పోరాటం చేస్తూనే ఉంటుందన్నారు.

# చలో నాగర్ కర్నూల్ మాల మహానాడు ఆత్మగౌరవ మహాసభ 27న

**వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బి వెంకటేష్..!!**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 20 (జనం రిపోర్టర్)** మాల మహానాడు ఆధ్వర్యంలో ఈనెల 27 నాగర్ కర్నూలు జిల్లాలో జరిగే మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని వికారాబాద్ లో రైల్వే స్టేషన్ దగ్గర అంబేద్కర్ విగ్రహం దగ్గర వాల్ పోస్టర్ రిలీజ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు బి వెంకటేష్ జిల్లా జర్నల్ సెక్రెటరీ మాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు బి రాజు, జిల్లా అధికార ప్రతినిధి ఆర్ రాములు, జిల్లా ప్రధాన సలహాదారులు వసంత్ కుమార్, ప్రేమ్ కుమార్, జిల్లా కోశాధికారి రత్నం జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎల్ శ్రీనివాస్, మరియు టీ ప్రభాకర్, రాములు, బాలరాజ్,భీమయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



# ప్రీమియర్ లీగ్ సీజన్- 3 విజేతలుగా “సూపర్ కింగ్స్”



**రామడుగు, జనం రిపోర్టర్,అక్టోబర్ 20** రామడుగు మండల కేంద్రంలోని మైదానం నందు ఆదివారం రోజున ప్రీమియర్ లీగ్ సీజన్ -3 క్రికెట్ టోర్నీ ఫైనల్ మ్యాచ్ నిర్వహించడం జరిగింది.ఈ మ్యాచ్ లో స్నేక్ దాస్ సూపర్ కింగ్స్ 40 పరుగుల తేడాతో వారియర్స్ టీం పై విజయం సాధించి విన్నర్ విజేతగా నిలిచింది.ఈ టోర్నీలో బెస్ట్ బ్యాట్మెన్ గా నవీన్, బెస్ట్ బౌలర్గా మామిడి ప్రవీణ్ గెలుచుకోవడం జరిగింది.ఈ టోర్నీకి ముఖ్య అతిథులుగా రామడుగు మండల క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ ఎడవెల్లి ఆనందం రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ ముంజాల ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి నీలం చందు, ట్రెజరర్ బోదాస్ తిరుపతి,లిఫ్టింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మనోజ్ మరియు సీనియర్ క్రీడాకారులు మహేష్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని వెంటనే అమలుచేయాలి: డిసిసి చిలకా



పొన్నూరు అక్టోబర్ 20. జనం రిపోర్టర్: ఎన్డీయే కూటమిలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని వెంటనే అమలు చేయాలని గుంటూరు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ డిమాండ్ చేసారు. ఆదివారం పొన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జక్కా రవీంద్రనాథ్ నేతృత్వంలో పొన్నూరు పట్టణంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు ఆర్టీసీ బస్సులో పొన్నూరు నుంచి కట్టెంపూడి అడ్డరోడ్డు వరకు ప్రయాణించి మహిళా ప్రయాణికులతో ఉచిత ప్రయాణ పథక హామీ గురించి వివరించారు. కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడిన నెలలోపే ఉచిత ప్రయాణ పథకాన్ని అమలుపరుచగా రాష్ట్ర ప్రభుత్వం నాలుగు నెలలు దాటినా అమలుచేయక పోవటంతో మహిళలకు ఆర్థిక భారమౌతుందని తెలిపారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో చిలకా విజయ్ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా రాష్ట్రంలోని ఎన్డీయే కూటమి ఇచ్చిన సూపర్-6 హామీలలో మొదటి హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నాలుగు నెలలు కావొస్తున్నా ఇప్పటికీ అమలుకు నోచుకోకపోవడం కూటమి ప్రభుత్వపు తాత్సార ధోరణని తెలియజేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ఆర్టీసీ ల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు చలికొండ రవిబాబు, చేబ్రోలు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండలనేని కోటయ్య, పెదకాకాని మండల కాంగ్రెస్ అధ్యక్షులు కంతేటి ఎలమంద, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అందే దిలీప్, జిల్లా సోషల్ మీడియా సెల్ సమన్వయకర్త బిళ్ళా సునీల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బోట్ల బ్రహ్మయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు రేవంత్, యె.న్ఎస్.యూ.ఐ నాయకులు గిరీష్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్డీఏ కూటమి పై భరోసా - ప్రజాదర్బార్ కు తరలివస్తోన్న ప్రజలు



జనం రిపోర్టర్, ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, అక్టోబర్ 20 :ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చేపట్టిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదివారం నందిగామ నియోజకవర్గం చందర్లపాడు మండలం కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు సౌమ్యని స్వయంగా కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఆర్థిక సాయం, పెన్షన్ మంజూరు, ఉద్యోగ అవకాశం ఇప్పించాలంటూ వినతిపత్రాలు అందజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఆమెకు విన్నవించుకున్నారు. ఆయా విజ్ఞాపన పత్రాలను పరిశీలించిన ఎమ్మెల్యే తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఎమ్మెల్యే కలిసి ఫొటోలు, సెల్ఫీలు దిగారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థుల అపూర్వ కలయిక.

జనం న్యూస్ నార్పల, నార్పల, అక్టోబర్ 20 మండల కేంద్రమైన నార్పలలో ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఆదివారం అపూర్వ కలయిక కార్యక్రమంలో కలుసుకున్నారు. నార్పల సమీపంలోని బొమ్మలాటపల్లి ఎర్రితాత అయం వద్ద ప్రభుత్వ బాలుర వసతి గృహ పూర్వపు విద్యార్థుల సంఘ సభ్యులు అపూర్వ కలయికగా ప్రాథమిక వార్షికోత్సవ సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి అత్యధికంగా బాలుర ఎస్సీ హాస్టల్ విద్యార్థులు హాజరయ్యారు. ఈసందర్భంగా సంఘ సభ్యులు శివయ్య కుమార్తె బండారు హాసిని చేసిన భరత నాట్యం చూపరులకు కనువిందు చేసింది. పూర్వపు విద్యార్థులు తమ తొలి పరిషయంతో విద్యాభ్యాసం, తాము హాస్టల్ జీవితంలో గడిపిన అనుభవాలు, తిపి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. అనంతరం ఒకరికొకరు కలుసుకొని వారి సాన్ని హిత్యంలో జరిగిన ఆనంద మధురస్మృతులు నెమరువేసుకున్నారు. అనంతరం అప్పటి హాస్టల్ వార్డెన్ లను ఉపాధ్యాయులను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం సహపంక్తి బోజనాలు చేసారు. అందరు గ్రూపు ఫోటో తో కార్యక్రమానికి ఉద్వాసన పలికారు..... 1..భారత నాత్యంతో అలరించిన హాసిని,

# ఫామ్ హౌస్ పాలన తప్ప ప్రజలకు బిర్ఎస్ చేసిందేముంది...

**- బడా జూట పార్టీ బీజేపీ యే రాష్ట్రంలోనినా రైతులకు రుణమాఫీ చేశారా..**
**- రూరల్ ఎమ్మెల్యే డా భూపతి రెడ్డి**



నిజామాబాద్ జిల్లా జనం రిపోర్టర్ అక్టోబర్ 20 ధర్పల్లి : రాష్ట్రంలో బిర్ఎస్ పార్టీ ఫామ్ హౌస్ పాలన తప్ప, రాష్ట్ర ప్రజలకు చేసిందేముందని, బీజేపీ పార్టీ అంటే బడా జూటా పార్టీ అని రూరల్ ఎమ్మెల్యే డా భూపతి రెడ్డి అన్నారు. ఆదివారం అయన మండలకేంద్రములోని ఐసీడీ ఐ సీడీఎంఎస్ , సొసైటీ లోని వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్బంగా అయన మాట్లాడుతూ బిర్ఎస్ హయాంలో ఫామ్ హౌస్ పాలన తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేముందని ప్రశ్నించారు, రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మర్చి, ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా, ప్రజా సమస్యలను పట్టించుకోకుక్కడ, పరీక్ష పేపర్లను లేకేజి చేసిన వెక్తులు నేడు కాంగ్రెస్ పార్టీ యువకులకు ఉద్యోగాలు ఇస్తుంటే, పరీక్షలు పెట్టు తుంటే జీర్ణించుకోలేక ప్రజలకు తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, బిళ్ళ రంగాల్లగా కేటీఆర్, హరీష్ రావు లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రజలు వారి మాటలు నమ్మవద్దని హితావు పలికారు. బీజేపీ ఒక పక్క జూట మాటలు పలుకుతుందని ఒక ప్రధాన మంత్రి స్థాయి వేక్తి కూడా అబద్ధాలు మాట్లాడటం అంటే ఆపార్టీ ఎంతటి జూట పార్టీయో ప్రజలు గ్రహించాలని అన్నారు. 15 సంవత్సరాల్లో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రైతులకు రుణమాఫీ చేసిన సంఘటనలు ఎక్కడైనా చూపించగలరా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజల పార్టీ, అందుకే నేడు రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేయడం జరిగిందని, కొన్ని సమస్యలు ఉన్న రైతులకు నెల చివరినాటికి మరో 6లక్షల రైతులకు 2లక్షల రుణమాఫీ జరగనుందని అన్నారు. అనటరము రెండు లక్షల పై రుణాలు ఉన్న రైతులకు పైన రూపాయలు కట్టించుకొని వారి రుణాలు సైతం ప్రభుత్వం మాఫీ చేయనుందని అన్నారు. ఎవ్వరు దిగులు చెండవలసిన అవసరము లేదని అందరికి రుణమాఫీ అవుతుందని కన్నారు. ప్రతి పక్షాల అబద్ధపు మాటలు నమ్మవద్దని అన్నారు. రానున్న సంవత్సరం వరకు మంచిప్ప రిజర్వేయర్ పనులు పూర్తి చేసి నియోజకవర్గానికి 1లక్ష ఎకరాలకు నీరు అందించనున్నామని అన్నారు. నియోజక వర్గంలోని సుద్దులంలో 25 ఎకరాల విస్తీర్ణంలో 2వేల 5వందల విద్యార్థులు విద్యాభ్యాసం ఒకే చోట చేసేవిధంగా ఇంటిగ్రెటెడ్ పాఠశాల ఏర్పాటు కానుందని అన్నారు. అలాగే మండలంలోని అన్ని గిరిజనుల తండాలనుండి మండలకేంద్రానికి సులభంగా రహదారులు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం 60కోట్లు నిధులు మంజూరు చేసిందని త్వరలో పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో కడ్త లేకుండా కొనుగోలు లు జరపాలని, సన్నాలు, దొడ్డు రకం వారిని వేరు వేరుగా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రానున్న జనవరి నెలల నుండి ప్రజలకు రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణి చేయనుందని, అందుకే సన్నలపై రైతులు దృష్టి సాధించాలని కోరారు. వారం రోజుల్లో డబ్బులు రైతుల అకౌంట్ లల్లో పడుతాయని అన్నారు. రాష్ట్ర ప్రజలకు అన్ని విధాలా అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అని అన్నారు. కార్యక్రమములు మార్కెట్ కమిటీ చేర్మెన్ ముప్పా గంగారెడ్డి, ఐడిసి ఎమ్మెస్ చెర్మన్ తరచంద్ నాయక్, నాయకులు శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాలరాజ్, సొసైటీ చేర్మెన్ చెలిమేల మల్లికార్జున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంగీత్య నాయక్, మిట్టపల్లి గంగారెడ్డి, జేసీబీ శ్రీనివాస్, చెలిమేల నర్సయ్య, సుభాష్, లోక్కిడి రాములు, బొక్కల బాలయ్య, ఆర్గుల రాజేశ్వర్, తదితరు

# అఖండ హారతిలో పాల్గొన్న పురుమల్ల లలితా - శ్రీనివాస్



కరీంనగర్ జనం రిపోర్టర్ అక్టోబర్ 19 నగరంలోని శ్రీపురం కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆదివారం రోజున నిర్వహించిన మైసమ్మ తల్లి అమ్మవారి అఖండ హారతిలో పురుమల్ల లలితా - శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పురుమల్ల దంపతులను శాలువాతో సత్కరించారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ....ఆ అమ్మవారి ఆశీస్సులతో,దయతో,కాలనీ వాసులు అందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ కోరారు.

# తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలకు భారీ భద్రత.. ప్రత్యేక బస్సులు!




తెలంగాణలో గ్రూప్-1 పరీక్షలకు భారీ భద్రత ఏర్పాటు చేయనుంది తెలంగాణ ప్రభుత్వం. అభ్యర్థుల ఆందోళనతో అలర్ట్ అయిన అధికారులు.. రేపటి నుంచి 27 వరకు గ్రూప్-1 పరీక్షలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:30 తర్వాత పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి అనుమతి ఉండదు. దివ్యాంగులకు ప్రత్యేకంగా గంట పాటు అదనపు సమయం కేటాయించనున్నారు అధికారులు. పరీక్ష హాల్, పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నారు. అలాగే బయోమెట్రిక్ కోసం ప్రత్యేక సిబ్బంది ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 46 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయగా, 31,383 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలుస్తోంది. మేడ్చల్ గ్రూప్-1 పరీక్షా కేంద్రం దగ్గర 144 సెక్షన్ విధించనున్నారు. ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు. దీనికోసం 46 పరీక్షా కేంద్రాలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లో ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో ఏర్పాట్లు, పరీక్షలు నిర్వహించేందుకు సిద్దమైనట్లు తెలిపారు. 2011 సంవత్సరం తర్వాత గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు మళ్ళీ జరుగుతున్నాయని తెలిపారు. హైదరాబాద్ జిల్లాలో 8 , రంగారెడ్డి జిల్లాలో 11 , మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 27 మొత్తం 46 కేంద్రాలలో గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రతి పరీక్ష హాల్, చీఫ్ సూపరింటెండెంట్ రూమ్, పరిసర ప్రాంతాలన్నింటిలోనూ సీసీ టీవీ లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే టీజీపీఎస్సీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సదుపాయం కూడా ఉంటుందని, అన్ని కేంద్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సుల ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# అసాధ్యం అయితే కాదు.. ఐఎస్‌బీ సమ్మిట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు..



తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ ఎకానమీ చేయాలనేదే లక్ష్యమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇది సాధ్యం కావాలంటే 600 బిలియన్ డాలర్ సిటీగా హైదరాబాద్ అభివృద్ధి కావాలన్నారు. కష్టమే అయినా.. అసాధ్యం మాత్రం కాదంటూ పేర్కొన్నారు. దేశంలోని నగరాలతో కాదు న్యూయార్క్, ప్యారిస్ లాంటి నగరాలతో హైదరాబాద్ పోటీ పడాలంటూ రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్? గచ్చిబౌలిలోని ఇండియన్? స్కూల్? ఆఫ్? బిజినెస్? నాయకత్వ శిఖరాగ్ర సదస్సు %-% 2024లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం పలు సూచనలు చేశారు. త్యాగాలు చేయకుండా గొప్ప నాయకులు కాలేమంటూ పేర్కొన్నారు. మంచి లీడర్? అవ్వాలంటే త్యాగం చేసే గుణం, ధైర్యంతో ముందుకెళ్లే తత్వం ఉండాలన్నారు. గాంధీ, నెహ్రూ, ఇందిరాగాంధీ, మన్మోహన్? సింగ్?, పీవీ నరసింహారావు సహా ఎంతో మంది నాయకులు మనందరికీ ఆదర్శమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఐఎస్?బీలో ఉన్నవారంతా తెలంగాణ, దేశానికి అంబాసిడర్లు అని చెప్పారు. హైదరాబాద్? నగరాన్ని 600 మిలియన్? సిటీగా మార్చేందుకు అంతా సహకారం అందించాలని కోరారు. ప్రజలతో మమేకమైతే ఏదైనా సాధించవచ్చని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం కార్పొరేట్? కంపెనీల తరహాలో మంచి జీతాలు ఇవ్వలేకపోవచ్చు కానీ, మంచి సవాళ్లు, జీవితానికి సరిపడా నాలెడ్జ్?ను మాత్రం అందిస్తుందని చెప్పారు. ఒలింపిక్స్?లో అత్యధిక పతకాలు గెలవడమే లక్ష్యంగా పని చేస్తున్నామని స్పష్టం చేశారు. వ్యాపారాల్లో రాణిస్తున్న వారు ప్రజలకు సేవ చేసేందుకు ముందుకు రావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో స్కిల్స్ యూనివర్సిటీ, గచ్చిబౌలిలో స్పోర్ట్స్ యూనివర్సిటీల ప్రాధాన్యత, వాటి ప్రాముఖ్యతలను సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. హైదరాబాద్ నగరాన్ని దేశానికి ఒక రోల్ మాడల్ గా, గ్లోబల్ లీడర్ గా తీర్చిదిద్దాలన్నదే తమ ఆలోచన అని ముఖ్యమంత్రి చెప్పారు.

# అప్పు చెల్లించలేదని ఇంత దారుణమా



కాల్‌మనీ కాల నాగులు పట్టణాలకే పరిమితం కాకుండా ఇపుడు గ్రామీణ ప్రాంతాల్లో కూడా బుసలు కొడుతున్నారు. అప్పుల వసూలుకు ఫోన్లు చేసి తిట్టడం, ఒత్తిడి చేయడం వంటివి కాకుండా కొత్త పద్ధతుల్లో బాధితులను వెంటాడి, వేటాడి, వేధిస్తున్నారు. అప్పు తీసుకొని తిరిగి చెల్లించడం లేదని అప్పు తీసుకున్న మహిళా ఇంటికి చెప్పులు, చీపురు, చాటలతో తోరణం కట్టాడో కాల్ నాగు. ఈ దారుణ ఘటన సూర్యాపేట జిల్లాలో వెలుగు చూసింది. సూర్యాపేట జిల్లా ఆత్మకూర్ (ఎస్) మండలం అస్లా తండాకు చెందిన వాంకుడోత్ కీమా, అనిత దంపతులు అదే గ్రామానికి చెందిన ధరావత్ రంజా వద్ద మూడేళ్ల క్రితం రూ.లక్ష అప్పుగా తీసుకున్నారు. కొద్ది కాలానికి కీమా అనారోగ్యంతో మృతి చెందాడు. అప్పు తీర్చలేని స్థితిలో బతుకు దెరువు కోసం హైదరాబాద్‌కు వలస వెళ్లింది. అప్పుడప్పుడు గ్రామానికి వచ్చి వెళ్తుండేది. ఈ క్రమంలో దసరా పండుగకు అనిత గ్రామానికి వచ్చింది. అప్పు డబ్బులు చెల్లించాలని రంజా.. అనితపై ఒత్తిడి తీసుకువచ్చాడు. తన బతుకుదెరవే కష్టంగా ఉందని, తర్వాత అప్పు డబ్బులు కడతానని అనిత హైదరాబాద్‌కు తిరిగి వెళ్ళిపోయింది. అయితే అప్పు డబ్బులు చెల్లించడం లేదని ఆగ్రహంతో రంజా.. అనిత ఇంటికి పాత చెప్పులు, చీపురు, పాత చాటలను దండగా తయారు చేసి తోరణంగా కట్టాడు. అంతటితో ఆగకుండా తమ అప్పు చెల్లించడం లేదని అనితకు గ్రామంలో ఇకపై ఎవరూ అప్పు ఇవ్వవద్దని డప్పు చాటింపు వేయించాడు. ఈ విషయాన్ని గ్రామస్థులు హైదరాబాద్‌లో ఉన్న అనితకు సమాచారం ఇచ్చారు. దీంతో గ్రామానికి వచ్చిన అనిత, పోలీసులను ఆశ్రయించింది. తన ఇంటికి చెప్పుల దండలు వేసి ఊర్లో డప్పు చాటింపు చేయడంతో తన పరువు పోయిందని, తాను తీవ్ర మనోవేదనకు గురవుతున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. భర్త మరణంతో బతుకు దెరువు కోసం హైదరాబాద్ కు వెళ్లిన తనను, కావాలనే చెడు ప్రచారం చేస్తున్నారని గోడు వెళ్లబోసుకుంది. రంజాతోపాటు అతనికి సహకరించి మరో ఏడుగురిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ ఇందుకు సంబంధించి కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పుట్టబోయే బిడ్డ అవయవాలు ప్లాస్టిక్‌తో నిండిపోతే.!



ప్లాస్టిక్ కాలుష్యం పర్యావరణానికి ముప్పుగా పరిణమించింది. గ్రహం, మనుషుల ఆరోగ్యంపై ప్రభావం ఆందోళనలను రేకెత్తిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిన మహాసముద్రాలు, ఆహారంలోకి చొరబడిన మైక్రో ప్లాస్టిక్స్, శ్వాస తీసుకుంటే బ్రెయిన్ లోకి వెళ్తున్న ప్లాస్టిక్ కణాలు.. రక్తం, గుండె చివరకు జననేంద్రియాల్లోనూ కనిపిస్తున్నాయి. ఈ క్రమంలో శాస్త్రవేత్తలు, ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్లాస్టిక్ వినియోగం నుంచి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు.కాగా తాజా అధ్యయనం మరో బాంబు పేల్చింది. గర్భంలో ఉన్న బిడ్డకు తల్లి నుంచి ప్లాస్టిక్స్ చేరే అవకాశం ఉందని తెలిపింది. పాలిమైడ్ 12 అని పిలువబడే చిన్న ప్లాస్టిక్ కణాలు.. నవజాత శిశువుల గుండె, మెదడు, కాలేయం, ఊపిరితిత్తులు, మూత్రపిండాల్లోకి చేరుతాయని తెలిపింది. ఈ పరిశోధన గర్భధారణ సమయంలో పిండం అభివృద్ధిపై భయాన్ని.. తీసుకోవాల్సిన జాగ్రత్తలను హైలెట్ చేస్తుంది. సైన్స్ ఆఫ్ ది టోటల్ ఎన్విరాన్మెంట్ జర్నల్ లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం.. ఈ ప్లాస్టిక్ కణాలు ప్లాసెంటల్ అవరోధాన్ని దాటుకుని, అభివృద్ధి చెందుతున్న పిండాన్ని హానికరమైన కాలుష్య కారకాలకు గురిచేస్తాయి. రట్జర్స్ హెల్త్ పరిశోధకులు చేసిన ప్రయోగంలో ఎలుకలను వారం రోజులపాటు ప్లాస్టిక్ కణాలకు బహిర్గతం చేశారు. తల్లి, పిండం మధ్య రక్త ప్రసరణలో కూడా వీటిని గుర్తించారు. బిడ్డ పుట్టిన రెండు వారాల తర్వాత పరిశీలించగా..

తల్లి మెదడు, మూత్రపిండాలు, గుండె, కాలేయంలో ఉన్న అవే ప్లాస్టిక్స్ నవజాత శిశువుల అవయవాల్లో గుర్తించారు. ఇవి బేబీ ఎదుగుదలపై భారీ ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని తెలిపారు. కాగా ప్లాస్టిక్ పొల్యూషన్ దీర్ఘకాలిక ఆరోగ్య ప్రభావంపై తీవ్ర ఆందోళనలను పెంచుతుంది.

# అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను ఫ్రిడ్జ్‌లో పెట్టడం మంచిదేనా!



అల్లం వెల్లుల్లి పేస్ట్.. ఈ మద్య కాలంలో వంటల్లో చాలా సాధారణం అయిపోయింది. మొదట్లో అల్లం వెల్లుల్లి పేస్ట్ ను మసాలా వంటల్లోనే ఉపయోగించేవారు. కానీ ఇప్పుడు అల్లం వెల్లుల్లి పేస్ట్ సాధారణ కూరల్లో కూడా ఉపయోగిస్తున్నారు. ఈ కారణంగా చాలామంది అల్లం వెల్లుల్లి పేస్ట్ ను పెద్ద మొత్తంలో తయారు చేసుకుని లేదా కొని ఫ్రిడ్జ్ లో నిల్వ చేస్తుంటారు. అయితే దీన్ని ఫ్రిడ్జ్ లో నిల్వ చేయడం మంచిదేనా? దీన్ని నిల్వ చేయడానికి సరైన పద్ధతి ఏంటి? అల్లాన్ని, వెల్లుల్లిని ఫ్రిజ్ లో పెడితే జరిగేదేంటి? టీ నుండి కూరలు వండటం వరకు అల్లం వాడతారు. చలికాలంలో అల్లం ఎక్కువగా తీసుకుంటారు. అయితే అల్లం చాలా రకాల ఆరోగ్య సమస్యలకు దివ్య ఔషధంలా పనిచేస్తుంది. అయితే అల్లాన్ని మార్కెట్ నుండి తీసుకురాగానే నేరుగా ఏదో ఒక కవర్ లో వేసి ఫ్రిడ్జ్ లో పెట్టేస్తుంటారు. అవసరమైనప్పుడు వాడుకోవడానికి తీసుకుని దాన్ని కడిగి వాడుతుంటారు. ఈ సందర్భాలలో కొన్ని సార్లు అల్లం కుళ్లిపోవడం కూడా గమనించవచ్చు. అయితే అల్లం అలా పాడవకుండా ఉండాలంటే మార్కెట్ నుండి తీసుకురాగానే అల్లాన్ని శుభ్రంగా కడగాలి. అల్లానికి మురికి, మట్టి పోయేదాక కడిగి ఆ తరువాత పొడి గుడ్డతో తుడవాలి. గాలికి ఆరబెట్టిన తరువాత గాలి చొరబడని కంటైనర్ లో ఒక కాగితం పెట్టి అందులో అల్లాన్ని ఉంచి ఫ్రిడ్జ్ లో పెట్టాలి. ఇలా చేయడం వల్ల అల్లం నెలల తరబడి కూడా పాడవకుండా నిల్వ ఉంటుంది. అల్లాన్ని ఫ్రిడ్జ్ లో ఉంచినట్టు చాలామంది వెల్లుల్లిని కూడా ఫ్రిడ్జ్ లో ఉంచుతారు. ముఖ్యంగా బిజీ లైఫ్ లో ఉన్నవారు కూరగాయలను తీరక దొరికినప్పుడు కట్ చేసి ఫ్రిడ్జ్ లో పెడుతుంటారు. ఉదయాన్నే వంట, టిఫిన్ చేయడానికి చాలా సులువుగా ఉంటాయని అనుకుంటారు. కానీ ఇలా కూరగాయలు ముందే కట్ చేసి పెట్టుకోవడం కానీ, వాటితో పాటు వెల్లుల్లిని ముందే ఒలిచి ఫ్రిడ్జ్ లో నిల్వ చేసుకోవడం కాదు. వెల్లుల్లిని ఫ్రిడ్జ్ లో ఉంచితే మొలకలు వస్తాయి. పైగా వాటిని సరిగా నిల్వచేయకపోతే పాలు, పెరుగు సహా అన్ని పదార్థాలకు వెల్లుల్లి వాసన పట్టేస్తుంది. కాబట్టి వెల్లుల్లిని ఫ్రిడ్జ్ లో పెట్టకపోవడం మంచిది.

# చిన్నపిల్లలకు ఆయిల్ మసాజ్ చేస్తున్నారా!



పిల్లల సంరక్షణ చాలా బాధ్యతతో కూడుకుని ఉంటుంది. ముఖ్యంగా చిన్న పిల్లలు, అప్పుడే పుట్టిన పిల్లలు చాలా సున్నితంగా ఉంటారు. వారికి ఒక వయసు వచ్చేవరకు వారిని చాలా జాగ్రత్తగా హ్యాండిల్ చేయాల్సి ఉంటుంది. ముఖ్యంగా పిల్లలకు స్నానం చేయించడం అమ్మమ్మలు, బామ్మల పర్యవేక్షణలో లేదా వారి చేతుల మీద జరుగుతూ ఉంటుంది. చాలా కాలం నుంచే చిన్న పిల్లలకు ఒళ్లంతా నూనెతో మసాజ్ చేసి ఆ తరువాత స్నానం చేయించడం జరుగుతోంది. ఇదే పద్ధతి మళ్లీ ఈ మద్య కాలంలో బేబీ మసాజ్ పేరిట కొత్త పుంతలు తొక్కుతోంది. పిల్లలకు మసాజ్ చేయడం కోసం కొబ్బరినూనె, ఆలివ్ నూనె, బాదం నూనె లేదా ఆవాల నూనె వంటివి ఉపయోగిస్తుంటారు.

అసలు పిల్లలకు మసాజ్ చేయడం ఎంత వరకు మంచిది? పిల్లలకు మసాజ్ చేయడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి? తెలుసుకుంటే..మసాజ్ అనేది శరీరంలో కండరాలను ఒత్తిడికి గురి చేసే ప్రక్రియ. ఇది శరీరంలో కండరాలను రిలాక్స్ చేస్తుంది. ఎముకలు, కీళ్లు మొదలైన వాటి ఆరోగ్యం మెరుగ్గా ఉండేలా చేస్తుంది. శరీర కణజాల అభివృద్ధికి దోహదపడుతుంది.

మసాజ్ వల్ల కలిగే ప్రయోజనాలేంటంటే.. చిన్న పిల్లలకు మసాజ్ ఎన్నో ఏళ్ల కిందటి నుండి పెద్దలు చేస్తున్న ప్రక్రియనే అయినా..

నేటి కాలంలో వైద్య పరంగాను, పిల్లల సంరక్షణలో భాగంగానూ దీనికి ప్రాధాన్యత పెరిగింది. ముఖ్యంగా 2021లో జరిగిన పరిశోధనలలో పిల్లలకు మసాజ్ చేయడం వల్ల కింది ప్రయోజనాలు కలుగుతాయని స్పష్టం చేశారు.. పిల్లలకు మసాజ్ చేయడం వల్ల కండరాలు, ఎముకలు బలపడతాయి. దీని వల్ల పిల్లలు బలంగా ఉంటారు. మసాజ్ చేస్తే చేతులు, కాళ్లలో పట్టు పెరుగుతుంది. కాళ్లు చేతులు దృఢంగా మారతాయి. కాళ్లు చేతులలోనే కాకుండా శరీరం అంతా రక్తప్రసరణ మెరుగ్గా ఉంటుంది. మసాజ్ చేసిన తరువాత పిల్లలకు స్నానం చేయిస్తే హాయిగా నిద్ర పోతారు. ఇది పిల్లలలో నిద్ర నాణ్యతను మెరుగుపరుస్తుంది. పిల్లలలో అలసట, ఒత్తిడి వంటివి తగ్గుతాయి. పిల్లలకు మసాజ్ చేయడం వల్ల శరీరంలో రక్త ప్రవాహం, ఆక్సిజన్ ప్రవాహం మెరుగవుతుంది. శ్వాస ఆరోగ్యం బలపడుతుంది. ఊపిరితిత్తుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. గ్యాస్, ఉబ్బరం, కండరాల తిమ్మిరి, మలబద్దకం వంటి సమస్యలు పిల్లలలోనూ ఉంటాయి. పిల్లలకు మసాజ్ చేయడం వల్ల ఇవన్నీ తగ్గుముఖం పడతాయి.



# ఏ వయసులో దంతాలు బలహీనమవుతాయి..?

దంతాలు మానవ జీవితంలో అంతర్భాగం. నోటి ఆరోగ్యం మన మొత్తం ఆరోగ్యానికి సంబంధించినది. ఇది ఆరోగ్యానికి చాలా ముఖ్యమైన అంశం అయినప్పటికీ, చాలా మంది దంత పరిశుభ్రతపై పెద్దగా శ్రద్ధ చూపరు. రోజుకు రెండుసార్లు పళ్ళు తోముకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. కానీ, చాలా తక్కువ మంది మాత్రమే దీనిని అనుసరిస్తున్నారు. మీకు పంటి నొప్పి వచ్చినప్పుడు లేదా పరిస్థితి మీ అదుపులో లేనప్పుడు దంతవైద్యుని వద్దకు వెళ్లే బదులు, వారిని క్రమం తప్పకుండా సందర్శించడం , మంచి పరిశుభ్రత గురించి తెలుసుకోవడం మీ దంతాల ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మీకు సహాయపడుతుంది. ముఖ్యంగా ఇటీవలి కాలంలో చాలా మందిలో దంత సమస్యలు పెరుగుతున్నాయి. కాబట్టి, పంటి నొప్పి, పుచ్చిపోవడం లేదా మరేదైనా సమస్య ఉన్నప్పుడు ఒక వ్యక్తి చిరాకు పడతాడు. ముఖ్యంగా కొన్ని వయసులలో దంతాలు చాలా సున్నితంగా ఉంటాయి. ప్రధానంగా 20 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్కులు దంత సమస్యలకు గురవుతారు. ఈ సమస్యలో పంటి నొప్పి, యాసిడ్ రియాక్షన్లు, క్షయం , ఇన్ఫెక్షన్ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి దీని వెనుక గల కారణాలు , దీనికి పరిష్కారం ఏమిటో తెలుసుకుందాం. సున్నితమైన దంతాల కారణాలు: సున్నితమైన దంతాలకు అత్యంత సాధారణ కారణం బలహీనమైన చిగుళ్ళు. బలహీనమైన చిగుళ్ళు దంత సమస్యలకు దారితీస్తాయి. దంతాలలో ఆమ్ల పదార్థాలు చేరడం: దంతాల ఎనామిల్, బలమైన బ్రషింగ్, ఆమ్ల ఆహారాలు , పానీయాలు దంతాలను దెబ్బతీస్తాయి. ఈ కారకాలన్నీ దంతాల నిర్మాణం సమస్యలను కలిగిస్తాయి. మీరు హార్డ్ బ్రష్ ఉపయోగిస్తుంటే ఈ సమస్య పెరుగుతుంది. కాబట్టి ఎల్లప్పుడూ మృదువైన బ్రష్‌ని ఉపయోగించండి. గట్టి బ్రష్ మీ దంతాలను అనేక విధాలుగా దెబ్బతీస్తుంది.

# భోజనం చేశాక స్నానం చేస్తున్నారా?



ఇంటర్నెట్ డెస్క్: కొందరికి భోజనం చేశాక స్నానం చేసే అలవాటు ఉంటుంది. దీని వల్ల సేదతీరిన ఫీలింగ్ కలుగుతుందని చెబుతుంటారు. అయితే, ఈ అలవాటుతో కొన్ని సమస్యలు వచ్చే ఛాన్స్ ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వైద్యులు చెప్పే దాని ప్రకారం, జీర్ణవ్యవస్థ పనితీరును స్వయంచోదిత నాడీ వ్యవస్థ నియంత్రిస్తుంది. ఇందులో ప్రధాన శాఖ అయిన సహసహానుభూత నాడీ వ్యవస్థ నియంత్రణలో జీర్ణక్రియ ఉంటుంది. భోజనం చేసిన తరువాత ఈ నాడీ వ్యవస్థ క్రియాశీలకమైన జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేస్తుంది. ముఖ్యంగా జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణ పెంచి వేగంగా ఆహారం జీర్ణమయ్యేలా చేస్తుంది. అయితే, భోజనం తరువాత వెంటనే చేసే స్నానం ఈ ప్రక్రియ మొత్తాన్ని ప్రభావితం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఒంటిపై పడే వేడి నీళ్ల కారణంగా శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలో శరీరాన్ని చల్లబరిచేందుకు చర్మంలోని రక్తనాణాలాల్లో రక్తప్రసరణ పెరుగుతుంది. అలా చర్మం, రక్తం ద్వారా శరీరంలోని వేడి బయటకు పోతుంది. ఈ క్రమంలో జీర్ణవ్యవస్థకు రక్తప్రసరణ తగ్గి అడ్డంకులు ఏర్పడతాయి. ఫలితంగా అన్నం అరగకపోయినట్టు ఉండటం, గ్యాస్ ఏర్పడటం వంటి పలు ఉదర సంబంధిత సమస్యలు వస్తాయని నిపుణులు చెబుతున్నారు. ఈ అలవాటు దీర్ఘకాలంలో అనేక ఇతర సమస్యలకు దారి తీస్తుందని హెచ్చరిస్తున్నారు. భోజనం తరువాత వేడి నీటి స్నానం తాలూకు ప్రభావం నాడీవ్యవస్థపై కూడా ఉంటుందని వైద్యులు చెబుతున్నారు.ముఖ్యంగా జీర్ణక్రియ సాఫీగా సాగడంలో వేగస్ నాడి కీలక పాత్ర పోషిస్తుంది. జీర్ణవ్యవస్థకు రక్తసరఫరా తగ్గినప్పుడు వేగస్ నాడి కూడా జీర్ణక్రియపై పట్టు కోల్పోతుందని ఫలితంగా అనేక రకాల సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు. దీర్ఘకాలంలో దీని వల్ల మాల్‌అబ్సార్ప్షన్ సిండ్రోమ్ వస్తుంది. శరీరం పూర్తిస్థాయిలో పోషకాలను గ్రహించలేక సమస్యలు మొదలవుతాయి. కాబట్టి, భోజనం తరువాత స్నానం చేద్దామనుకునే వారు కాస్త అప్రమత్తంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

# పాదాల వాపులు.. ఆ వ్యాధికి సంకేతమా..?

ప్రజలు ఆహారం విషయంలో ఆరోగ్య విషయంలో కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యము.. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలే రాబోయే రోజుల్లో పెద్ద సమస్యగా మారుతుంది..ముఖ్యంగా పాదాల వాపు అనేది తరచూ వస్తూ ఉంటే కచ్చితంగా వైద్యున్ని సంప్రదించడం ముఖ్యము.. ఎందుకంటే ఇది గుండె వైఫల్యానికి సంకేతాలని పలువురు నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. అయితే పాదాల వాపుల వల్ల సకాలంలో చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎవరైనా సరే వాపును నిర్లక్ష్యం చేస్తే చాలా ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందట.. ముఖ్యంగా చీలమండ వాపు అనేది పెద్ద సమస్య కాదంటూ ఇటీవలే కొంతమంది నిపుణులు హెచ్చరిస్తున్నారు. కానీ వీటిని నిర్లక్ష్యం చేయడం కూడా తీవ్రమైన పరిణామాలకు దారితీస్తుందట. ఈ వాపు రావడానికి చాలా కారణాలే ఉన్నప్పటికీ.. ముఖ్యంగా పాదాల వాపు చీలమండలి పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుందట. అలా వాచినచోట ద్రవం చేరడం వల్లే ఈ వాపు ఉంటుందట. అయితే ఈ వాపు అనేది మొదట పైన కనిపించక పోయిన పాదం అడుగు భాగంలో ఉండే కణజాలంలో ఉండేటువంటి కావాటిస్ అనేవి నీటిని కూడా నిల్వ చేసుకునే అవకాశం ఉంటుంది. దీంతో పాదం దగ్గర వాపు కనిపించకపోయిన .. పాదం అడుగు బాగానే ఉండే నీటిలోకి ఈ ద్రవం పోవడం వల్ల కాలు వాపుగా కనిపిస్తుంది..దీనివల్ల నడవడం ఎక్కువసేపు కూర్చోవడం వల్ల చాలా ఇబ్బందులు తలెత్తుతాయి. అలా వాపు ఉన్నచోట ఎక్కువ ఒత్తిడిని ప్రయోగిస్తే కాలి పై వరకు పాకి అవకాశం ఉంటుంది.. అయితే కాలు వాపు గల కారణాలను ఇటీవలే పరిశోధకులు తెలియజేయడం ఏమనగా.. ద్రవంస్థాయి పెరిగినప్పుడు వ్యవస్థ నియంత్రణలో లేనప్పుడు ఈ వాపు ఎక్కువగా ఏర్పడుతుందట.. అంతేకాకుండా గుండె బలహీనంగా ఉన్నప్పుడు, గుండెపోటుకు గురయ్యే వ్యక్తికి ఇవి ఎక్కువగా సంకేతాలను చూపించేలా చేస్తాయట.

# రోజూ గుప్పెడు బాదం తింటే..



నిత్యం బాదం తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్యులు చెబుతున్నారు. బాదంను సూపర్‌ఫుడ్ అని పిలుస్తారు. దీనిలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే పోషకాలు పుష్కలంగా ఉన్నాయి.విటమిన్ ఇ, ఫైబర్, ప్రొటీన్, ఖనిజాలు చాలా ఉంటాయి. ఇందులో ఉండే మోనోశాకరైడ్లు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో ఉపయోగపడతాయి. గుప్పెడు బాదాన్ని మీ డైట్‌లో చేర్చుకుంటే. చురుగ్గా మెదడు.. నిత్యం కొన్ని బాదం పప్పులను మీ డైట్‌లో చేర్చుకుంటే మెదడు చురుగ్గా మారుతుంది. మెదడు పనితీరు మెరుగుపడుతుంది. ఆలోచన సామర్థ్యం, మానసిక స్థైర్యం పెరుగుతుంది. గుండెకు బలం.. బాదం ఈ కాలంలో ప్రతి రోజూ తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు అందుతాయి. ఇందులోని సంతృప్త కొవ్వులు తక్కువగా ఉండి, మోనోశాచురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించి, యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరిస్తుంది.మెదడు పనితీరు.. బాదంలోని విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడంట్లు, ఒమేగా 3, ఫ్లాటీ యాసిడ్స్ తో సహా అన్ని పోశకాలు మెదడు పనితీరులో కీలకంగా పనిచేస్తాయి. తెలివి తేటలను పెంచడంలోనూ బాదం మెరుగ్గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తి.. బాదంలో ఉండే విటమిన్లు, పోషకాలు జలుబుస ఫ్లూ వంటి లక్షణాలను దూరం చేయడంలో సహకరిస్తుంది. చాలా రకాల వ్యాధులతో పోరాడేందుకు శీతాకాలంలో రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేసేందుకు సహకరిస్తుంది. బరువు తగ్గడంలోనూ.. క్యాలరీలు ఎక్కువగా ఉన్న బాదాన్ని తీసుకోవడం వల్ల బరువును తగ్గించడంలో సహకరిస్తుంది. బాదంలో ఫైబర్, ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు సంతృప్తిగా ఉన్నాయి. ఇవి అతిగా తినే అలవాటును తగ్గించడంలో, బ్యాలెన్స్ డైట్ తీసుకునే విధంగా ప్రోత్సహిస్తాయి. ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది.

జీర్ణక్రియ.. బాదం ఫైబర్ అధికంగా ఉండే ఆహారం. ఇది జీర్ణ క్రియకు సహకరిస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ కంటెంట్ ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. చర్మం నిగారింపు.. బాదంపప్పులో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు, చర్మాన్ని నిగారింపుతో, కాంతి వంతంగా ఉంచేందుకు సహకరిస్తాయి. మెరిసే చర్మం కావాలంటే రోజూ నాలుగు నుంచి ఆరు బాదం పప్పులను నీటిలో రాత్రి నానబెట్టి ఉదయాన్నే తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY **SIRASALA SURESH KUMAR**, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: **APTEL/2023/86845**, E-Mail:**janamnews19@gmail.com**